కర్నూలు | నంద్యాల
వార్త
9 సెప్టెంబర్ 2025 మంగళవారం పేజీలు 4


# పోలీస్ పిజిఆర్ఎస్ కు 98 ఫిర్యాదులు..

**: ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు**

**కర్నూలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**
జిల్లా పోలీస్ శాఖ నిర్వహించే కార్యక్రమానికి 98 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంతి పాటిల్... బాధ్యులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అదే క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 98 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ , సీఐ లు పాల్గొన్నారు.



## పక్కాగా సమస్యలు పరిష్కరించండి

**: జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**

**కర్నూలు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త :**
అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.... పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు... సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 11, కర్నూలు ఆర్డీఓ వద్ద 8, పత్తికొండ ఆర్డీఓ వద్ద 4, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, విద్యా శాఖ, డి ఆర్ డి ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఎ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఉల్లి రైతులను.. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

## ఉల్లికి మద్దతు ధర కల్పించాలి
## అన్నదాతలను ఓదార్చిన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి..





**కర్నూలు అర్బన్ సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ఉల్లి రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాల డిసిసి అధ్యక్షులు, కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎ ఐ సి సి మెంబర్ జే లక్ష్మీ నం సింహ యాదవ్ మరియు కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష గారి ఆధ్వర్యంలో ఉల్లి రైతుల పరామర్శ కార్యక్రమంలో షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతుల కష్టాలు తెలుసుకునేందుకు కర్నూల్ మార్కెట్ యార్డుకు రావడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి తెలియజేశారు. ఉల్లి రైతులు పండించిన ధరకు అమ్ముతున్న ధరకు పొంతనలేదని ఉల్లి రైతులు కన్నీరు పెట్టుకునే స్థితిలో ఉన్నారని ఉల్లి పండించిన రైతులు ఆందోళన చెందుతున్నారని ఇబ్బందులు పడుతున్నారని వారిని చూస్తే స్పష్టంగా అర్థం అవుతుందని ఉల్లి పండించడానికి ఎకరానికి ఎనభై వేల నుండి లక్ష ఇరవై వేల వరకు పెట్టుబడీ అవుతుందని రైతులు చెబుతున్నారని కానీ క్వింటాలుకు 600 రూపాయల కంటే రావడం లేదని గత సంవత్సరం క్వింటాలుకు 4 వేల నుండి 5 వేల రూపాయల వరకు ఉల్లి అమ్ముడుపోయిందని ఈసారి డిమాండ్ లేక ఉల్లి కొనడం కూడా కరువైందని దళారులు మంచి గ్రేడ్ అయితే కేవలం 600కు కొంటున్నారని రెండో రకం అయితే రెండు వందలు మూడు వందలు కొంటున్నారని పండించిన పంటలో పెట్టుబడులు కనీసం సగం కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారని మొన్న ఇద్దరు రైతులు ఆత్మహత్య యత్నం చేసుకోబోతే వైసీపీ కార్యకర్తలు అంటూ ముద్రవేసి వారిపై కేసులు పెట్టారని రైతులకు, పండించిన పంటలకు కూడా పార్టీలు ఉంటా యా అని ఇప్పుడే అర్థమైందని షర్మిలమ్మ గారు ప్రశ్నించారు. కూటమి సర్కారుకు చంద్రబాబు గారికి ఇది తగదని మరీ చెబుతు న్నామని ఉల్లి రైతులు చాలా కష్టాలలో ఉన్నారని 600 కంటే రావడం లేదని చంద్రబాబు గారు డిఫరెంట్ అమోంటు మొదటి ధర 1200 అయితే డిఫరెంట్ అమోంట్ ప్రభుత్వం ఇస్తుందని అధికారుల మాట మీద రైతులు నమ్మకం లేదని చెబుతున్నారని, గతంలో కూడా చంద్రబాబు గారు ఇదే విధంగా మాట ఇచ్చి దాటవేశారని రైతులు చెబుతున్నారని, ఇప్పుడు చంద్రబాబు గారు డిఫరెంట్ అమోంటు ప్రభుత్వం ఖాతాలలో వేస్తుందని చెప్పినా మాకు నమ్మకం కుదరడం లేదని రైతులు చెబుతున్నారని, రైతులకు చంద్రబాబు గారు ఎన్నో హామీలు ఇచ్చారని ఉల్లి రైతులకు భరోసా కలిగించే విధంగా మాట్లాడారని రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారని రైతుల సంక్షేమానికి ఆర్థిక శాఖ అవసరం లేదని ఉల్లి, మిరప, పొగాకు పండించిన రైతులు చింతించాల్సిన అవసరం లేదని అవసరమైతే మార్క్ఫెడ్ సంస్థలను కూడా తెస్తామని విదేశాల నుండి ఆర్డర్లు తీసుకు వస్తామన్నారని, నాడు ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ ప్రశ్నిస్తుందని మార్క్ఫెడ్ తో ప్రత్యక్షంగా కొనుగోలు చేస్తామన్నారని, వారు ఎందుకు కొనుగోలు చేయడం లేదని వీటికి చంద్రబాబు గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రైతుకు 1200 మద్దతు ధర ఇవ్వలేదని ఉల్లి రైతులపై దృష్టి పెట్టి డిఫరెంట్ అమోంటు వేయాలని, ఉల్లికి కనీస మద్దతు ధర 2400 రూపాయలు కల్పించాలని షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. రైతుల ఖాతాలో క్వింటాలుకు 1200 రైతుల ఖాతాలలో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని షర్మిలా రెడ్డి గారు తెలియజేశారు.

• వివరాలు 2లో

## హత్య కేసు నిందితులు ముగ్గురు అరెస్ట్..

**ఇద్దరు పరారీ**

**కర్నూలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**
కర్నూలు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు టౌన్, రాధాకృష్ణ థియేటర్ సమీపంలోని మడ్గియాన్ కి మసీద్ వద్ద ఈ నెల 1వ తేదిన సాయంత్రం సుమారు 7 గంటలకు షేక్ ఇజహర్ అహ్మద్ అనే వ్యక్తి తన తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ తో పాటు మసీదులో నమాజ్ చేసుకుని బయటకు రాగానే కర్నూలు టౌన్ గనిగల్లికి చెందిన ముద్దాయిలైన 1) ఇమ్రాన్ 2) ఇర్ఫాన్ 3) షేక్ జాహీన్ అహ్మద్ అలియాస్ జహంగీర్ 4) ఎస్ఎండి ఇర్ఫాజ్, 5) యూసుఫ్ లు కలసి పాత గొడవలు, మనస్పర్ధలు కారణంగా షేక్ ఇజహర్ అహ్మద్ ని చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడిచేసి కత్తులతో పొడిచారు. గాయపడిన షేక్ ఇజహర్ అహ్మద్ ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు చనిపోయాడు. మృతుడి తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూల్ 1 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులు పోలీసులు వివిధ ప్రాంతాల్లో గాలించి నిందితులలో ముగ్గురిని అరెస్టు చేశారు. కర్నూలు నగర శివార్లలోని జొహరాపురం పక్కి మసీద్ వద్ద పై తెలిపిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన 3 కత్తులను ఒక స్కూటీని ను స్వాధీనము చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ కు పంపించింది. ఇమ్రాన్, యూసుఫ్ లు పరారీ లో ఉన్నారు.




## డోన్ బిసి హస్టల్‌లో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**డోన్, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని బిసి కళాశాల, బిసి బాలుర వసతిగృహంలో ఇంటర్ మొదటి సంవత్సరం (ఎంపిసి )చదువుతున్న విద్యార్థి శ్యాంసుందర్(16) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన దురదృష్టకర సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. పట్టణంలోని శ్రీరామనగర్‌లో ఉన్న వసతిగృహంలో ఉదయం బాత్రుంలో ఉన్న కొక్కానికి ఆ విద్యార్థి టెలిఫోన్ వైరుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాత్రుంకు వెళ్లిన విద్యార్థులు భయపడి హస్టల్‌వార్డెన్‌కు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారాన్ని అందుకున్న పోలీసులు హుటాహుటీన ఘటనస్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్డీఓ నరసింహులు హస్టల్‌కు చేరుకొని వార్డెన్, తోటి విద్యార్థులతో విచారించారు. శ్యాంసుందర్ అనంతపురం జిల్లా యాడికి పట్టణంకు చెందినవాడిగా తెలిసింది. సమాచారం అందుకున్న తల్లితండ్రులు అక్కడికి చేరుకొని తమ కుమారుడు గత వారం ఊరికి వచ్చి నిన్న మధ్యాహ్నం(ఆదివారం) హస్టల్‌కి వెళ్తున్నాడనుకున్న తమకు ఇలా హస్టల్‌లోనే ఆత మ్మహత్యకు పాల్పడి విగతజీవిగా పడి ఉండడం తట్టుకోలేక పోతున్నామని వారు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుని ఉజ్వల భవిష్యత్తుకై కలలు కన్న తల్లితండ్రులు తమ కుమారుడు ఇలా అర్ధాంతరంగా చనిపోవడంతో వారి రోదనలు మిన్నంటాయి. వారిని ఓదార్చడం కష్ టతరమైంది. ఈ ఘటనపై డోన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. తదుపరి డోన్ మండల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శవపంచనామా నిర్వహించారు. కేసు ప్రాథమిక దర్యాప్తు అనంతరం, టీం ఆఫ్ డాక్టర్ల పోస్టుమార్టం నివేదిక ప్రకారం ఇది స్పష్టమైన సొంతంగా ఉరివేసుకొని చనిపోయిన కేసుగా తెలిసింది. విచారణలో విద్యార్థి శ్యాంసుందర్ ఒంటరి స్వభావం కలవాడని తెలిసింది. అతనితో చనువుగా ఉండే అతని అన్నయ్య వేరే కళాశాలకు వెళ్లిన తర్వాత అతను మరింతగా ఒంటరితనంను అనుభవించినట్లు తెలుస్తుంది. అతను హస్టల్‌లో ఉండడానికి ఇష్టపడకపోగా ,తన పెద్దనాన్నకు సైతం హస్టల్‌లో ఉండాలనిపించడం లేదని చెప్పాడు. రెండు నెలల క్రితం హస్టల్‌లో చేరినా, తన భావాలను ఎప్పుడు సే న్నహితులతో పంచుకోలేదు.

**-తలితండ్రులకు పోలీసుల విజ్ఞప్తి:** ఈ సంఘటన ద్వారా తల్లితండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారిపై మార్కులు లేదా చదువులో ఒతి_డి చేయకుండా కౌన్సెలింగ్ చేయాలి. వారి సమస్యలను ఓపికతో వినాలని, తద్వారా పిల్లలకు వారి సమస్యలను తీర్చడం ద్వార వారు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉంటారన్నారు. హస్టల్ వార్డెన్లు, విద్యార్థులు కూడా ఎవరు డిప్రెషన్ లేదా బాధకరమైన మూడ్‌లో ఉన్న వారితో మాట్లాడి ప్రోత్సహించి కౌన్సెలింగ్ చేయాలన్నారు. అవసరమైతే వెంటనే తల్లితండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు చిన్న చిన్న కారణాలకై ఆత్మహత్య వంటి అతి దారుణ చర్యలకు పాల్పడకూడదన్నారు. జీవితం అమూల్యమని ఎప్పుడూ తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు వారి ఉన్నతికై పాటుపడుతుంటారన్నారు. వారి సహాయం కోసం అందుబాటులో ఉంటారని ఈ విషయాలను మరచిపోవద్దన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి 7 ఏళ్లు జైలుశిక్ష



**ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ళ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కోటపాడు గ్రామానికి చెందిన రాగోపోగుల నారాయణపై హత్యాయత్నం కేసు 2019లో నమోదైంది. అదే గ్రామానికి చెందిన జంబుల నడిపి ఓబులేసుపై నారాయణ కత్తితో దాడిచేయగా తీవ్ర గాయాలు అయ్యాయి. ఈకేసు ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ అనంతరం వాదనలు జరిగాయి. అయితే సోమవారం ఆళ్లగడ్డ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎస్ శైలజ నిందితుడికి 7 సంవత్ సరాలు జైలు శిక్ష రూ.5 వేలు జరిమాన విధించారు. ఈకేసును ప్రాసిక్యూటర్ బత్తిని శివప్రసాదరావు వాదనలు వినిపించారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు వినియోగించుకుని.. పెట్టుబడులు పెట్టాలి

**: అభివృద్ధిని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు తప్పుడు వార్తలు రాయిస్తున్నారు**
**: రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్**





**కర్నూలు, హాస్పిటల్ సెప్టెంబర్ 8ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొని వస్తున్నదని, పరిశ్రమ వర్గాలకు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని మంత్రి టి జి భరత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కరన్నూలు నగరంలోని తనిష్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ వారు ఏర్పాటుచేసిన సులభతర వాణిజ్య కార్యక్రమం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) సమావేశంలో పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ...మన రాష్ట్రంలో గత15 నెలల్లో పరిశ్రమల వర్గాలలో ఒక దృఢమైన నమ్మకాన్ని తీసుకుని రాగలిగామని తెలిపారు. గతంలో పరిశ్రమల వర్గాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక వర్గాలకు స్వాతంత్రం వచ్చిన అనుభూతి ఉందని తెలిపారు.. 2018 సంవత్సరంలో దావోస్ లో అర్సలర్ మిట్టల్ కంపెనీ వారు ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి పెట్టుబడులు పెడతామని చెప్పడం జరిగిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారి చొరవ వల్ల మిట్టల్ కంపెనీ మన రాష్ట్రానికి వస్తోందని, అది కేవలం నారా చంద్రబాబు నాయుడు గారి కే సాధ్యమని మంత్రి తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈజ్ ఆఫ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ బిజినెస్ జరుగుతూ ఉన్నదని, వాటి ఫలితాలు వస్తూ ఉన్నాయని మంత్రి తెలిపారు. వచ్చే రెండు నెలలు దాదాపు రూ. 5 వేల నుండి 6 వేల కోట్లు ఇన్సెంటివ్స్ పరిశ్రమలకు క్లియర్ చేయబోతున్నాం అని, ఇదే కాకుండా భవిష్యత్తులో ఇంకా ఎక్కువ నమ్మకం కలిగించే విధంగా ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇన్సెంటివ్స్ రిలీజ్ అయ్యే లాగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. పారిశ్రామికవేత్తలు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్ట్రంలో ఇస్తున్న సేవలు తెలియజేసి, రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందేందుకు వీలుగా పరిశ్రమలు వచ్చేలా కృషి చేయాలని మంత్రి టి జి భరత్ తెలియజేశారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుంటే.. వైసీపీ నాయకులు దీన్ని తట్టుకోలేకపోతున్నారని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా సాక్షి పత్రికలో పారిశ్రామికవేత్తలకు భూ కేటాయింపులపై ఇష్టానుసారంగా వార్తలు రాస్తున్నారని చెప్పారు. ప్రజలందరికీ వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అలీప్ కంపెనీ ద్వారా ఎన్నో వేల మందికి ఉద్యోగాలుదక్కాయని .. ఇవేమీ పట్టించుకోకుండా పనికట్టుకొని వార్తలు రాయిస్తున్నారన్నారు. తమ ప్రభుత్వం కేటాయించి భూముల్లో ప్రతీది నిబంధనలకు అనుగుణంగానే జరుగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోలేరన్నారు.

# వైసిపిలో బుట్టా.. వర్సెస్ ఎర్రకోట..!

- బుట్టా రేణుకకు పొలిటికల్ బ్యాడ్ టైం
- ఎమ్మిగనూరు ఇన్ఛార్జ్ తప్పిస్తారని రెండో వర్గం ప్రచారం
- ఆమెను సాగనంపేదుకు కుట్రలు పన్నుతున్నారా..?
- వైసిపిలో పదవులు.. కూటమిలో కాసులు..?
- 2029లో టిక్కెట్ ఇచ్చినా కష్టమని పార్టీ పెద్దలు భావిస్తున్నారా..?



**ఆ మాజీ ఎంపీని వైసిపి నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించేస్తారా..? ఆమె కూడా పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్నారా..? రాజకీయాల్లోకి వచ్చి తీవ్రంగా నష్టపోయానని ఆమె తీరిగ్గా తెగ ఫీలైపోతున్నారా..? 2029లో పార్టీ టిక్కెట్ బుట్టా కు కాదు..ఎర్రకోట కుటుంబానికే అనే ప్రచారం చేస్తుంది ఎవరు..? ఎవరా మాజీ ఎంపీ..? ఆమెపై ఎర్రకోట కుటుంబం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందా..? బుట్టా భర్త, కుమారుడికి మాయ మాటలు చెప్పి నాయకులు తప్పు దోవ పట్టిస్తున్నారా..? రాజకీయ అనుభవం లేని వ్యక్తులకు పదవులు అప్పగించడమే ఇందుకు కారణమా..? ఇటు వైసిపిలో ఉంటూ.. అటు కూటమి పార్టీ నాయకులతో చేతులు కలిపి రెండు చేతులా సంపాదించుకుంటున్నారా..?**

**అయితే చదవండి..!**

కర్నూలు సెప్టెంబర్ 08, ప్రభాతవార్త ప్రతినిధి :
కర్నూలు మాజీ ఎంపీ బుట్టా రేణుకకు కాలం కలిసిరావడం లేదన్న అభిప్రాయం బలపడుతోంది. అప్పట్లో అదృష్టం ఒక్కసారిగా ఎగిసితన్ని.. వైసీపీ తరపున ఎంపీ పీఠం ఎక్కేశారామె. కానీ...... ఆ తర్వాత మాత్రం రాజకీయం ఏ మాత్రం కలిసిరావడం లేదని చెప్పుకుంటున్నారు. రాజకీయమే వృత్తిగా ఉన్న నేతల కంటే ఎక్కువగా కర్నూలు జిల్లాలో తిరిగినా తానొకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టుగా రివర్స్ అవుతోందట. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మిగనూరు సెగ్మెంట్లో బుట్టా పడిన కష్టం అంతా ఇంతా కాదని చెప్పుకుంటారు. ఆర్థికంగా కూడా బాగా భరించినా కలసి రాలేదట. పైగా.. నియోజకవర్గంలో ప్రత్యర్థుల కంటే ఎక్కువగా సొంత పార్టీ నేతలతోనే పోరాటం చేయాల్సి వచ్చిందన్నది ఆమె పార్టీలో వెన్నంటే ఉండే చోటా నాయకులు చెప్పేమాట. లోకల్ గా తన సామాజికవర్గం బలంగా ఉన్నా... గెలుపు అవకాశాలు మెండుగా కనిపించినా...... ఓడిపోవడానికి కారణం మాత్రం స్వపక్షంలో సహాయ నిరాకరణే అన్నది బుట్టా వర్గం అభిప్రాయం. అంత రిస్క్ తీసుకున్నా... ఓటమి తప్పలేదు. సర్లే...... రాజకీయాలన్నాక ఇవన్నీ సహజం. ఓడిపోతే ఓడిపోయాంగానీ.. పార్టీ తరపున గట్టిగా నిలబడదామనుకున్నా పరిస్థితులు సహకరించడం లేదట ఆమెకు. దీనికి తోడు ఇటీవల బుట్టా రేణుక వ్యాపారాల్లో ఇటీవల సంక్షోభం వచ్చిందని, ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయన్న ప్రచారం జరుగుతోంది. అయితే, అసలు రాజకీయాల్లోకి వచ్చిన కారణంగానే ఈ ఆర్థిక సమస్యలు వచ్చాయన్నది మాజీ ఎంపీ మనసులోని మాటగా ప్రచారం జరుగుతోంది. 2014 ఎన్నికల్లో ఆర్థికంగా బాగా భరించాల్సి రావడం, ఆ తరువాత కూడా 2024 ఎన్నికల్లో స్థానిక పరిస్థితుల దృష్ట్యా ఆర్థిక భారం పడడంతోనే ఇబ్బందులు మొదలయ్యాయట. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న ఎమ్మిగనూరు వైసీపీ ఇన్ఛార్జ్ ఆమెను కొనసాగించకపోవచ్చన్న టాక్ నడుస్తోంది నియోజకవర్గంలో. ఎమ్మిగనూరు పరిణామాలతో మనస్తాపం చెందిన మాజీ ఎంపీ... ప్రస్తుతం పార్టీ కార్యాలయానికి, కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటూ తన భర్త, కుమారుడికి భాద్యతలు అప్పగించి.. ముఖ్యమైన కార్యక్రమాల కు హాజరై వెళ్లి పోతున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. పైకి అనారోగ్యం అని చెబుతున్నా అసలు కారణం మాత్రం రాజకీయ పరిణామాలే అంటున్నారు పరిశీలకులు. ఎన్నికలకు ముందు నుంచి బుట్టా రేణుకను వ్యతిరేకిస్తున్న మాజీ ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి కుమారుడు జగన్మోహన్ రెడ్డి తర్వాత కూడా అదే ధోరణితో వ్యవహరిస్తున్నారట.? ఇన్ఛార్జితో కలిసి కాకుండా సొంత కార్యక్రమాలు చేసుకుపోతున్నారట జగన్మోహన్ రెడ్డి దీంతో ఎవరిని సపోర్ట్ చేయాలో..

• వివరాలు 2లో

## పురోగతి పనులు.. ప్రజలకు కనబడాలి

**మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి టి.జి. భరత్..**
**కర్నూలు కార్పొరేషన్. సెప్టెంబర్ 8. ప్రభాతవార్త.**
నగర అభివృద్ధి పనుల్లో ఏమాత్రం జాప్యం తగదని, ప్రజలకు ప్రత్యక్షంగా కనబడేలా ప్రగతి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలసి మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముందుగా గత సమీక్షల్లో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిపై విపులంగా చర్చించారు. బుధవారపేట మెడికల్ కాలేజీ మలుపు విస్తరణ, కిడ్స్ వరల్డ్ కూడలి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ పనుల్లో జరుగుతున్న జాప్యంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే బాధితులకు పరిహారం ప్రక్రియను వేగవంతం చేసి, రహదారి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వెండర్ జోన్ల ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని, ముందుగా రెడ్ జోన్లలో ఆక్రమణలను నియంత్రించాలని సూచించారు. రాజ్ విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు బండ్ రహదారి నిర్మాణ పనులు నిలువరించకుండా కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నగరంలో రహదారులపై గుర్తించిన 215 గుంతలను అత్యంత వేగంగా పూడ్చాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ వాజిద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన రహదారులల్లో గుంతలు పూడ్చాలని సిపిఐ రాస్తారోకో

– కార్యాలయంలో అధికారుల కుర్చీకి వినతి పత్రం అందజేత




**కోడుమూరు,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కోడుమూరు ప్రధాన రహదారులల్లో ఏర్పడ్డ గుంతలను తక్షణమే పూడ్చాలని నిరసిస్తూ సోమవారం స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా రాస్తారోకో ను ఉద్దేశించి సిపిఐ నాయకులు బి.రాజు,శేషుకుమార్ లు మాట్లాడారు. అధిక వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిన్నాయని అయితే వీటికి వెంటనే యుద్ధప్రాతిపదికగా పనులు చేపట్టాల్సిన ఆర్అండ్ బి అధికారులు ఆ దిశగా చేపట్టడం లేదని ఆందోళనవ్యక్తం చేశారు. దీంతో అధికారుల నిర్లక్ష్యధోరణి మూలంగా ఈ మార్గాన వెళ్లే ఆర్టీసీ బస్సులతో పాటు, వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అనంతరం ఈ విషయంపై కమ్యూనిస్టు నాయకులు స్థానిక ఆర్అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయాన్ని ముట్టడించారు. అయితే అక్కడ అధికారులెవ్వరూ లేక పోవడంతో వారు తెచ్చిన వినతి పత్రంను కార్యాలయంలో ఉన్న కుర్చీకి అందజేసి నిరసన తెలిపారు. కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయం ఉన్నప్పటికీ ఇక్కడ పనిచేసే అధికారులు ఏ ఒక్కరూ కూడా విధులు నిర్వహించడం లేదన్నారు. అంతే గాక ఇక్కడున్న ప్రభుత్వ విశ్రాంతి భవనాన్ని ఆర్అండ్ బి కార్యాలయంగా మార్చుకున్నా ఇక్కడ అధికారులు కార్యాలయానికి రావడం లేదన్నారు. ఇలా ఎంతో కాలం నుంచి అధికారులు ప్రతి రోజు విధులకు గైరహాజరవుతున్నా వీరిపై జిల్లా ఉన్నతాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సబ్ డివిజన్ కార్యాలయంలో పనిచేయాల్సిన అధికారులు ఇక్కడ లేక పోతే ఇక్కడ కార్యాలయాన్ని ఎందుకుంచా రన్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై జిల్లా ఉన్న తాధికారులు తక్షణమే విధులకు డుమ్మా కొడుతున్న అధికారులపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ అనుబంధ సంస్థల ప్రతినిధులు సలాం,వాసు,గిరి యాదవ్, నరసింహయాదవ్, విద్యార్థి సంఘం నాయకులు రంగస్వామి, మధు, ఖాజా, రామ్, గోపాల్, ఈశ్వరయ్య ఆచారి, హనుమంతు పాల్గొన్నారు.

# ఉల్లి రైతులను.. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** ముందుగా పిసిసి అధ్యక్షులు షర్మిలా రెడ్డి గారు నేరుగా కర్నూలు మార్కెట్ యార్డ్ వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చి ఉల్లి రైతులు ఉల్లి రైతుల వద్దకు వెళ్లి ముఖాముఖిగా వారితో మాట్లాడి కుటుంబ ప్రభుత్వంతో మాట్లాడి మీకు తప్పకుండా మద్దతు ధర వచ్చే విధంగా కృషి చేస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డిసిసి అధ్యక్షు లు కర్నూల్ కాంగ్రెస్ ఇంచార్జి ఎఐసిసి సభ్యులు జే లక్ష్మీ నరసింహ యాదవ్, మాజీ మంత్రి మూలింటి మారెప్ప మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం ఖాసిం వలి, బి క్రాంతి నాయుడు, మురళీకృష్ణ రాజు అనంతరత్నం మాదిగ రమేష్ యాదవ్ చాకలి పుల్లయ్య గార్లపాటి మద్దిలేటి తేనే నాగరాజు బాలు యాదవ్, రాష్ట్ర పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు దామోదరం రాధాకృష్ణ చింతల మోహన్ రావు యాదవ్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, కర్నూల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కే రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శులు రజాక్ వలి, పగిడాల అమన్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు అవిజ సూర్య ప్రకాశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మారుతీ రావు, కర్నూలు జిల్లా నాయకులు రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఈ లాజరస్ సాయినాథ్, శ్రీనిద్, బి సుబ్రహ్మణ్యం, ఆర్ ప్రతాప్ మరియు జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపిలో బుట్టా.. వర్సెస్ ఎర్రకోట..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అర్థంకాక కార్యకర్తలు గందరగోళంలో ఉన్నారట. ఈ పరిణామాలను పార్టీ పెద్దలకు చెప్పి క్లారిటీ ఇస్తే తప్ప కార్యక్రమాల్లో పాల్గొనేది లేదని చెప్పినట్లు సమాచారం. కాగా, ఇటీవల పార్టీ కమిటీల నియామకం తర్వాత పలు కార్యక్రమాలను రెండు వర్గాలు వేరువేరుగా నిర్వహించాయి. పలు విగ్రహాల దగ్గర రెండు వర్గాలు కలిసినప్పుడు ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేశారట జగన్. మా ఉప్పు తిని వేరే వారి పక్షాన చేరారు.. ఒక్క నెల ఆగండి నేనేంటో చూపిస్తానని వార్నింగ్ ఇచ్చినట్టు సమాచారం. ఈ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపగా.. ముందు ఇన్చార్జ్ ఎవరో మీరే తేల్చుకోకుండా..కార్యకర్తలను టార్గెట్ చేయడమేమిటన్న ఆవేదన వ్యక్తమైందట. దీంతో ఈ పరిణామ క్రమంలో.....పార్టీ ఇన్చార్జ్ మార్పు ప్రచారం గత కొన్ని నెలలుగా ఊపందుకుంది. తమకే పదవి అంటూ ప్రచారం చేసుకుంటోందట జగన్ వర్గం. మరికొందరు మాత్రం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి కుమారుడు ధరణీధర్ రెడ్డికి ఇస్తారని ప్రచారం చేస్తున్నారు మరో వర్గం. ఇక, ధరణీధరిని ఎమ్మిగనూరులో యాక్టివ్ చేయాలన్న చర్చ గతంలోనే జరిగినట్టు తెలిసింది. ఆయన కూడా నియోజకవర్గానికి వచ్చినపుడు కలుపుగోలుగా తిరుగుతున్నారట. ఎమ్మిగనూరులో ఆమె ఆర్థిక సమస్యల్లో ఇరుక్కుపోవడం, పార్టీ వ్యవహారాల మీద దృష్టి పెట్టకపోవడం, తన భర్తకు, కుమారుడికి భాధ్యతలు అప్పగించడంతో వారు చోటా నాయకులు చెప్పిన మాటలను లెక్క చేస్తూ..వారి బాటలోనే పార్టీ కార్యక్రమాలు చేపడుతూ, వారు చెప్పే మాటలు నమ్మి పార్టీని భ్రష్టు పట్టిస్తున్న తీరు పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతే కాకుండా రాజకీయ అనుభవం లేని వ్యక్తులకు పదవులు ఇవ్వడం పట్ల పార్టీ కోసం కష్టపడి పని చేసిన సీనియర్ నాయకులు పదవులు దక్కకపోవడం పట్ల అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. పదవుల విషయంలో పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ ముందే ఒకరి పై ఒకరు వాగ్వివాదానికి దిగినట్లు సమాచారం. అంతే కాకుండా వైసిపి సోషల్ మీడియా లో పనిచేస్తున్న సీనియర్ నాయకుడు కూటమి అభ్యర్థులకు వైసిపి పార్టీ కార్యాలయంలో జరుగుతున్న సమాచారం మొత్తం చేరవేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా వైసిపి పార్టీ లో కొంతమంది సీనియర్ నాయకులు వైసిపి పార్టీ లో ఉంటూ కూటమి పార్టీ నాయకులతో చేతులు కలిపి రెండు చేతులా సంపాదించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో 2029లో టిక్కెట్ ఇచ్చినా కష్టమన్న అభిప్రాయం పార్టీ (పెద్ద) ల్లో బలపడటం లాంటి కారణాలన్నీ కలగలిసి ఆమెను ఇన్చార్జ్ బాధ్యతల నుంచి తప్పించవచ్చని రెండో వర్గం ప్రచారం చేయడం మొదలు పెట్టినట్టు సమాచారం. ఇప్పటికైనా బుట్టా కుటుంబం మేలుకోని ఎవరిని ఎక్కడ పెట్టాలో.. అక్కడ పెట్టి రాజకీయం చేస్తే 2029 లో గెలుపు సాధ్యం కాదని ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో మొత్తం మీద ఎమ్మిగనూరు వైసీపీ పాలిటిక్స్ సలసల మరుగుతున్నాయి.

# సకాలంలో రైతులకు యూరియాను అందించాలి

– ఎరువుల కృత్రిమ కొరతను అరికట్టాలి – సిపిఐ రైతు సంఘం డిమాండ్



**బనగానపల్లె, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** యూరియా కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి రైతులందరికి యూరియాను సరఫరాచేయాలని సిపిఐ రైతు సంఘం డిమాండ్ చేసింది. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ మండల నాయకుడు శివయ్య మాట్లాడుతూ యూరియా ఎరువు కోసం రైతులు పడుతున్న అవస్థల గుర్తించి యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘం డిమాండ్ చేశారు.ధర్నాను ఉద్దేశించి సిపిఐ నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా సమస్యను ఎదుర్కొంటున్నారని మండల వ్యాప్తంగా యూరియా కొరత ఉందని ఇది మంచిప్రభుత్వం సుపరిపాలన అందిస్తున్నామని టివిల్లో పేపర్లలతో జనాలను మభ్యపెట్టి ప్రభుత్వ పెద్దలు పబ్బం గడుపుతున్నారని వారన్నారు. నిజంగా రైతులకు యూరియా కొరతలేకపోతే గ్రోమోర్ మరియు ఎరువుల షాపుల ముందు వందలాది మంది రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎదురుచూడాల్సి వచ్చింది. చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏమిలాభమన్నారు. ప్రభుత్వ పెద్దలు, అధికారులు వాస్తవాలు గమనించి ఎరువుల దుకాణాల్లో రూ.300 యూరియా బస్తాను రూ.400లకు అమ్ముతున్న దుకాణాలను సీజ్‌చేసి కేసులు నమోదు వారి లైసెన్సు లు రద్దుచేయాలని సకాలంలో రైతులకు ఎరువులు అందించి రైతుల ఇబ్బందులు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే ప్రభుత్వాలు రైతులకు సకాలంలో విత్తనాలు అందించలేరు, నకిలీ విత్తనాలు అరికట్టలేరు. సీడ్ కంపెనీలు రైతులకు చేస్తున్న మోసాలు అరికట్టలేరు. పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేరు, రైతులు పండించే పంటలకైనా ఎరువులు అందించి రైతుల కష్టాలను తీర్చే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని రైతుల సమస్యలను పరిష్కరించి యూరియా కొరత లేకుండా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ మండల కార్యదర్శి అక చిన్నగారి శివయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుబా బ్బరెడ్డి, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు శివబాలకృష్ణ, మండల కమిటీ సభ్యులు శివనాగయ్య, ఖాదర్, సుబ్రమణ్యం, రైతులు పాల్గొన్నారు.

# మద్దికెర కస్తూర్బా పాఠశాలలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలి

– ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు డిమాండ్

**మద్దికెర, సెప్టెంబరు 8, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన మద్దికెరలోని కస్తూర్బాలో కల చెందుతున్నామంటూ విద్యార్థినీలు వీడియో ద్వారా తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ విషయంపై ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు, కర్నూలు జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ రాఘవేంద్రను సోమవారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సువర్ణరాజు మాట్లాడుతూ పాఠశాలలో ఎస్సీ విద్యార్థినీలు, సిబ్బందిపై పెత్తనం చెలాయిస్తున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వానికి తెలిపేందుకు వెనుకాడబోమన్నారు. ప్రతిరోజూ యోగా చేయించడం లేదని, అన్నంలో పురుగులు, ఉదయం ఇడ్లీలు, సాయంత్రం స్నాక్స్ పెట్టడం లేదని, బాత్‌రూమ్‌లకు తాళాలు వేయడం వల్ల బాత్‌రూమ్‌కి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తెలిపారన్నారు. ఉదయం 3 గంటలకు నిద్ర లేపడం, అసభ్యకరంగా మాట్లాడడం వంటివి ప్రిన్సిపాల్ చేస్తున్నారని విద్యార్థినీల తల్లిదండ్రులు ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జగన్నాథ్, బుజ్జయ్య, ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటకు రహదారి నిర్మాణం చేపట్టాలి

– ఎంపీడీఓ జ్యోతికి విన్నవించిన జనసేన పార్టీ నాయకులు



**దేవనకొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన దేవనకొండలోని ఎస్సీ కాలనీ నుంచి శ్మశానానికి వెళ్లే రహదారి నుంచి కొత్తపేట వరకు వెళ్లే రహదారి అధ్వానంగా మారిందని, వెంటనే రహదారి నిర్మాణం చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు రిటైర్డ్ హెచ్ఎం కె.ఉచ్చీరప్ప, రిటైర్ట్ ఆర్మీ భూసల రామాంజినేయులు అన్నారు. సోమవారం ఎంపీడీఓ జ్యోతిని కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు రిటైర్డ్ హెచ్ఎం కె.ఉచ్చీరప్ప, రిటైర్ట్ ఆర్మీ భూసల రామాంజినేయులు మాట్లాడుతూ రహదారి అధ్వానంగా మారడంతో రాకపోకలు నిలిచిపోయాయన్నారు. పూర్వకాలం నుంచి ఉన్న రస్తా పనులు చేపట్టకపోవడంతో రోడ్డు అస్తవ్యస్తంగా మారిందన్నారు. కంపచెట్లు పెరిగిపోయాయని, వర్షం వస్తే బురదనీటితో నిండిపోతుందన్నారు. రైతులు, వందలాది మంది ఎద్దుల బండ్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ల ఈ మార్గంగుండా వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనసేన పార్టీ నాయకులు ఈశ్వర్, పరమేష్, బాలు, రమేష్, ఖలీల్, బాషా, బ్రహ్మ, రమేష్ పాల్గొన్నారు.

**– చీకటిలో మగ్గుతున్నాం.. వీధి లైట్లు ఏర్పాటు చేయండి..**

దేవనకొండలోని 2వ వార్డులోని ప్రజలు చీకటిలో మగ్గుతున్నారని వెంటనే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నాయకులు రిటైర్డ్ హెచ్ఎం కె.ఉచ్చీరప్ప, రిటైర్ట్ ఆర్మీ భూసల రామాంజినేయులు అన్నారు. ఈ మేరకు సోమవారం సంబంధిత అధికారులకు వారు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ మండలకేంద్రమైన దేవనకొండలోని 2వ వార్డులోని చెన్నకేశవస్వామి మాన్యం పొలంలో గత 20 సంవత్సరాల క్రితం ఇంటి నివాస స్థలం లేని పేదలకు పట్టాలు మంజూరు చేశారని, ఈ స్థలంలో దాదాపు ఒక కాలనీ ఏర్పాటు అయ్యిందన్నారు. కాలనీలో దాదపాఉ 30 ఇళ్లు నిర్మించుకుని నివాసముంటున్నారన్నారు. వారికి విద్యుత్ సౌకర్యం లేక చీకటిలో మగ్గిపోతున్నారన్నారు. వర్షాకాలంలో కంపచెట్లు పిచ్చి మొక్కలు పెరిగి బురద, పాములు సంచరిస్తుండడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ బల్బులు వెలగించాలన్నారు. లేనిపక్షంలో కాలనీవాసులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

# యువత దామోదరం సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

– ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైయస్ షర్మిల



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** గొప్ప జాతీయ నాయకుడు ఆదర్శవంతమైన రాజకీయాలు సమాజానికి అందించిన దామోదరం సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా యువత తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు దివంగత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య పేరు పెట్టడానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని దామోదరం సంజీవయ్య జిల్లా సాధన సమితి నాయకులకు తెలిపారు. పీసీసీ అధ్యక్షులు షర్మిలను కలిసి నాయకుల్లో జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షులు నక్కలమిట్ట శ్రీనివాసులు, దామోదరం రాధాకృష్ణమూర్తి, మహేష్, కర్నూలు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాఘవేంద్రారెడ్డి, ఐఎన్‌టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండిపిఆర్ ఖాద్రీ, రంగస్వామి, పాల్గొన్నారు.

# 12వ పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలి

– 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలి




**కర్నూల విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వున్న 11 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించి 12వ పిఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి నిత్యావసర ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని సిపిఎస్, జిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని పెండింగ్ కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సలాం ఖాన్ ఎస్టీయు భవన్ నందు ముఖ్య నాయకుల సమావేశం రా ష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు సుంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ కారి మ్మిక పెన్షనర్లకు సంబంధించిన 12వ పిఆర్సీని జూలై 2023 నుండి అమలు చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వంలు నిర్లక్ష్య ధోరణితో ముందుకు వెళ్తున్నాయన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు కరువు భత్యాలను మంజూరు చేయాలని, 11వ పిఆర్సి బకాయిలను మంజూరు చేయాలని, 2004 తరువాత నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను పరిష్కరించి పాఠశాల సహాయకులకు జూనియర్ లెక్చరర్‌లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. సీనియర్ నాయకులు నారాయణస్వామి, ఉల్తప్ప, మధుసూధన్, సురేష్, పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**రుద్రవరం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికై ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్, న్యాయశాఖమంత్రి,డిఇఒ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసాపత్రం అందు కున్న పి.సుదర్శన్‌కు సోమవారం మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయసంఘాల నాయకులు,ఉపాధ్యాయులు రుద్రవరంలోని మెయిన్‌పాఠశాల నుంచి ఊరేగింపుగా తీసుకుని వచ్చి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాలువా, పూమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో విద్యార్థులను ఉన్నతశిఖరాలకు చేర్చడమే కాకుండ క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పి ప్రజలచేత మన్ననలు పొందిన ఉత్తమ ఉపాధ్యాయుడు సుదర్శన్‌ను సన్మానించుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. ఎంఇఓలు వీరరాఘవయ్య, లక్ష్మి, స్థానికజిల్లా పరిషత్ ప్రదానోపాధ్యాయులు వెంకటరమణ, ముకుందాపురం ప్రదానోపాధ్యాయుడు భార్గవరామయ్య, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు, కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, కోటకొండ పాఠశాల ప్రదానోపాధ్యాయుడు బాలగురప్ప, పెద్దకంబలూరు పాఠశాల ప్రదానోపాధ్యాయులు తిరుపతయ్య, పలువురు ఉపాధ్యాయసంఘం నాయకులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**కొత్తపల్లె, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**



స్వచ్ఛభారత్ గ్రామీణ పారిశుద్ధ్య కారి మ్మికులకు పెండింగ్ వేతనాలు పూర్తిగా చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి యేసురత్నం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు, స్వచ్ఛభారత పారిశుద్ధ్య కార్మికులు సంఘం మండల కార్యదర్శి బి హనుమంతులు డిమాండ్ చేశారు. సోమవారం కొత్తపల్లె మండల తహశీల్దార్‌కార్యాలయలో జరిగిన పీజీఆర్ఎస్‌లో ఎంపిడిఓ మేరికి వినతిపత్రం అందజేశారు. ఈసందర బ్బంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ గ్రామీణ పారిశుద్ధ్య కారి మ్మికులకు రూ.10 వేలు వేతనం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికి కేవలం రూ.6 వేలు మాత్రమే ఇస్తున్నారని ఇవి కూడ దాదాపు 20 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అరోపించారు. గ్రామ పంచాయితీల్లో వీధిలైట్లు వేయడం, కొళాయిల గుంతలు తీయించడం, మురుగుకాల్వలు శుభ్రం చేయించడం లాంటి అదనపు పనులు ఎలాంటి వేతనాలు ఇవ్వకుండి వెట్టిచాకిరి చేయించుకుంటారు.నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నాయన్నారు. స్వచ్ఛభారత్ కార్మికులు రాజరావు, శ్రీరాములు, సుబ్బారాయుడు, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, శిఖామణి, పాల్గొన్నారు.

# చిన్న తుంబలం సొసైటీ సీఈఓ పై వ్యవసాయ అధికారి ఆగ్రహం ..!

: సొసైటీ సీఈఓ ను సస్పెండ్ చేయాలని రైతుల డిమాండ్



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలో చిన్న తుంబలం సొసైటీలో అక్కడ పనిచేస్తున్న సీఈవో నరసింహామూర్తి ఎరువులను రైతులకు ఎంఆర్పి రేట్లు కంటే అద నంగా వసూలు చేసి అమ్మడంపై మండల వ్యవసాయ అధికారి సుచరిత ఆగ్రహం వ్యక్తం చేశారు సొసైటీ సీఈవో వసూలు దందాపై పలుమార్లు రైతులు ఏవో దృష్టి కి తీసుకువచ్చారు. సోమవారము ఏవో సి ఓ కు ఫోన్ చేసి సొసైటీ లో ఉన్న ఎరువుల స్టాక్ రైతులకు అమ్ముతున్న రేట్లపై అడగగా సొసైటీ ఖర్చులకోసం ఎమ్మార్పీ రేట్ల కంటే అదనంగా అమ్ముతున్నానని చెప్పడంతో ఆశ్చర్యపోయిన ఏవో నేను నీకు ఎన్నిసార్లు చెప్పినా ఎరువులను ఎక్కువ రేట్లకు ఎందుకు అమ్ముతున్నావని సీఈఓపై మండిపడ్డారు. మరోసారి ఎరువులను అధిక రేట్లకు అమ్మితే సీజ్ చేస్తామని సీఈఓ నరసింహామూర్తిని హెచ్చరించారు.ఎరువుల అక్రమ వసూళ్లపై సొసైటీ సీఈఓ ను విలేకరులు వివరణ కోరగా మాకు నచ్చి నట్లు ఎరువుల అమ్ముకుంటామని ఏవో చెప్తే ఎలా వింటామని మా సంస్థ వారు అధిక రేట్లకు అమ్ముకోవచ్చని చెప్పారని అందుకే అధిక రేట్లు అమ్ముతున్నానని వీటికి సంబంధించి రసీదు కూడా ఇస్తానని బాధ్యత లేకుండా సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప సమక్షంలోనే వివరణ ఇచ్చారు. సొసైటీలో మొదటి నుంచి ఏమి జరుగుతుందో తనకు తెలియదని ఇటీవల నేను సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్నానని పూర్తిస్థాయిలో విచారణ చేసి తగు చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేస్తానని చైర్మన్ నర్సప్ప తెలిపారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



**మంత్రాలయం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త;** మండలంలోని ఎరువుల దుకాణాలను సోమవారం తహసీల్దార్ రమాదేవి, ఏఓ గణేష్, ఏఈఓ తిరుమల్‌రెడ్డి తనిఖీ చేశారు.వారు మాట్లాడుతూ రైతులు నానో యూరియాను కూడా వాడొచ్చని సూచించారు. యూరియా కొరత లేకుండా రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలను పాటించి అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. వీరి వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

# నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్



**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలో ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ప్రసాద్ బాబు, ఈసందర బ్బంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ మండలంలో ఉన్న 21 గ్రామాల ప్రజలందరు ఎల్లవేళల ప్రశాంతంగా ఉండాలని వారికి ఎటువంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎటువంటి సమస్యలైనా పరిష్కరించి తగిన న్యాయం జరిగేలా చుస్తానన్నారు. అలాగే సోమవారం స్పందనలో తమ దృష్టికి రెండు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. వారి సమస్యలకు పరిష్కారం అయ్యేవిధంగా కృషిచేసి స్థానికులు కోరుతున్నారు.

# కులాలు వేరైనప్పటికీ ప్రేమను గెలిపించుకున్నారు..

– ఒక్కటైన పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్ – సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో వివాహం



**మద్దికెర, సెప్టెంబరు 8, ప్రభాతవార్త;** మద్దికెరలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో బొమ్మనపల్లి సచివాలయం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మంజునాథ్, సచివాలయం మహిళా పోలీస్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరి ప్రేమ వివాహం సోమవారం జరిగింది. గత మూడు సంవత్సరాల నుంచి వీరి ప్రేమ కొనసాగుతున్నప్పటికీ అనేక ఒడిదుడుకుల మధ్య పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగి కాలం గడిచిపోతున్నప్పటికీ చివరకు ప్రేమను గెలిపించారు.

# నందికొట్కూరు ఎం.పి.డి.వోగా వి.ఆర్.నాయక్



**నందికొట్కూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** నందికొట్కూరు మండల అభివృద్ధి అధికారిగా ఎస్.వెంకట రంగనాయక్ సోమవారం పదవి భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న సుబ్రమణ్యంశర్మ శిక్షణ నిమిత్తం శ్రీకాళహస్తికి వెళ్ళారు. ఆయన స్థానంలో డిప్యూటి ఎం.పి.డి.వో.గా విధులు నిర్వహిస్తున్న ఎస్.వెంకట రంగనాయక్ పూర్తి అదనపు భాధ్యతలతో నియమితులయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు మండలంలోని గ్రామాలలో సర్పంచుల, అధికారుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపిడివోను సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినంధనలు తెలిపారు.

# తెలుగు అధ్యాపకురాలికి జీవిత సాఫల్యపురస్కారం

– ఘనసన్మాం



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి ప్రభుత్వ కళాశాలకు చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం ఫామిదా బేగం విద్యలో జీవిత సాఫల్యపురస్కారం అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత స్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ అఫ్ ఇండియా ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ కర్నూలు సంస్థ సంయుక్తంగా అందించే ఈ అవార్డు ప్రధానం కర్నూల్ చాంబర్ అఫ్ కామర్స్ భవనంలో కర్నూలు లయన్స్ అధ్యక్షులు లయన్ రాయపాటి శ్రీనివాసరావు, లయన్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ నాగేశ్వర్‌రావు, కెవి సుబ్బారెడ్డి విద్యాసంస్థ అధ్యక్షులు, ఏపీ బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాషా నందికొట్కూరు తాడిపడు మహబూబ్ బాష తదితర ప్రముఖుల చేతులమీదుగా అందజేసి వారి దంపతులను సత్కరించారు. క్లస్టర్ యూనివర్శిటి వీసీ ఆచార్య వెంకట బసవరావు, రిజిష్టర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డా.బి ఆర్ ప్రసాద్‌రెడ్డి, క్లస్టర్ యూనివర్శిటి డీన్స్ డా.నాగరాజు శెట్టి, డా.అక్టర్ భాను, అధ్యాపకులు, బంధువులు, విద్యార్థిని విద్యార్థులు డా.ఫమిదా బేగంకు అభినందనలు తెలిపారు.

# తుఫాన్ వల్ల నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

: సిపిఐ (ఎంఎల్) లిబరేషన్




**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తుఫాన్ వల్ల నష్టపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ.40 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్ సుభద్రమ్మకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అధిక వర్షాలతో భవనాశి నది ఉధృతంగా పొంగిపొర్లడం, వరదరాజస్వామి ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో భవనాశిలో అత్యధికంగా నీరు వచ్చి నది పరిసర ప్రాంతాల్లోని పొలాలు పూర్తిగా నీటిమయం కావడంతో పంటలు దెబ్బతిన్నాయన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.40 వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు శీలన్న, అబ్దుల్ సలాం, మేకల శేఖర్ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్‌తో ఛలో అనంతపూర్

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న అనంతపురంలో జరిగే భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేల పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, 164 నియోజకవర్గాల్లో గెలుపొందిన ఎమ్మెల్యేలు, రాష్ట్ర కూటమి నాయకులు పాల్గొంటున్నారని ఉమ్మడి కర్నూల జిల్లా జనసేన పార్టీ జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు పేర్కొన్నారు. ఉమ్మడి కర్నూలు నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసేన శ్రేణులు అందరు పాల్గొని కార్యక్రమాని న్ని విజయవంతం చేయాలని కోరారు.

# వ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటాం..

**కొత్తపల్లె, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల ప్రజలు వ్యా ధుల భారీనపడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో రసాయన మందును వైద్యుడు మహమ్మద్ బేగ్ ఆధ్వర్యంలో పిచికారి చేయించారు. ఈసందర బ్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల అదేశాల మేరకు గ్రామంలో ఏమైన జ్వరాలు ఉన్నాయ అని సర్వే నిర్వహించామన్నారు. ఇంటింటికి తిరిగి సర్వే చేయగా అక్కడక్కడ జ్వరాలు ఉన్నాయన్నారు. దీంతో ఇళ్లముందు, కాల్వల వెంట, ఖాళీ ప్రదేశాల్లో నీటి నిల వ్వల వద్ద అబెట్ రసాయనాన్ని పిచికారి చేయించామన్నారు. కార్యక్రమంలో ఎంఎంహెచ్‌పి శైలజ, హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములు నాయక్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండపానికి త్వరగా పరిహారం అందించండి

**ఉయ్యాలవాడ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:**

ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరు గ్రామంలో ఉన్న రజకుల వీధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపం దగ్ధం అయిన సంగతి తెలిసిందే నిమజ్జనం అర్థరాత్రి నిప్పంటుకొని కాలిపోయింది. అందులో ఏవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది. అందులో పరి న్నచర్, స్పీకర్లు, మైకులు, షామియాన, తదితర సామాగ్రి కాలిపోయాయి. వీటి విలువ సుమారు లక్షరూపాయలు ఉంటుందని స్థానికులు తెలిపారు. వీటిని పరిగణలోకి తీసుకొని పారితోషికం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**– వయోజన విద్య ఉమ్మడి కర్నూలు జిల్లా డిప్యూటి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి – ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలు**



**పాములపాడు రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఉల్లాస్ ప్రొగ్రామ్‌లో భాగంగా నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వయోజన విద్య జిల్లా డిప్యూటి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా మానిటరింగ్ ఆఫీసర్‌లు కె శ్రీనివాసులు, ఆది నరసింహులు అన్నారు. సోమవారం పాములపాడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 59వ అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా విద్యార్థినిలు యోగా కార్యక్రమాలు నిర్వహించి నిరక్షరాస్యతపై ఓ నాటికను ప్రదర్శించారు. చదువులేకుండా కుటుంబంలో తలెత్తే సమస్యలు, ఇబ్బందులు వాటిపై చక్కగా నాటికను ప్రదర్శించారు. నాటికను తిలకించిన డిప్యూటి డైరెక్టర్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఓ ఉపాధ్యాయురాలు స్వచ్ఛందంగా పదిమందికి విద్యను నేర్పిస్తానని డిప్యూటి డైరెక్టర్ ముందు ప్రామిస్ చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉల్లాస్ ప్రొగ్రామ్ ద్వారా ప్రతినిరక్షరాస్యునికి చదువు నేర్పించేవిధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నంద్యాల జిల్లాలో మొత్తం 3 లక్షల పైబడి నిరక్షరాస్యులున్నారని వీరందరిని మూడు సంవత్సరాల్లో అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి ఆదేశించడం జరిగిందని అందులో భాగంగా ఈసంవత్సరంలో 1,00,686 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులు చేసేందుకు టార్గెట్ చేసుకోవడం జరిగిందన్నారు. అందులో ఎన్ఆర్ఈజీఎస్‌లో 25,686 మంది, పొదుపు మహిళల్లో 50 వేల మంది, మెప్మాలో 25 వేల మందిని గుర్తించి చదువు నేర్పించేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత ఎంపీడీఒలు, ఏపీఎం, ఏపీఓలతో సమావేశం నిర్వహించి కలెక్టర్ సూచనలు చేయడం జరిగిందన్నారు. మండలాల్లో కూడ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రణాళికబద్ధంగా పదిమంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ చొప్పున వాలంటీర్లను ఎంపిక చేసుకొని చదువునేర్పడం జరుగుతుందన్నారు. ఈప్రొగ్రామ్ సూపర్‌వైజింగ్ చేసేందుకు జిల్లాలో ఐదు మంది సూపర్‌వైజర్లను తీసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని అందుకు అర్హత గల టీచర్స్ 12 మంది ధరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ సమక్షంలో ఐదు మందిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడిఓ చంద్రశేఖర్, ఎంఈవో సుభాషిని, మున్సిపల్ రాజలక్ష్మీ, ఏపీఎం ఉమా మహేశ్వరమ్మ, ఏపీవో జయంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 10న అంగన్వాడీ ఆయా పోస్టులకు ఆర్డీఓ ఆఫీసులో ఇంటర్వ్యూలు



**నందికొట్కూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందికొట్కూరు పరిధిలోని నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల, కొత్తపల్లి మండలాలలోని ఏడు అంగన్వాడీ ఆయా పోష్టులకు ఈ నెల 10వ తేదీన ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడుతాయని సి.డి.పి.వో. బి.ఎ.మంగావళి తెలిపారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు 19.8.2025 తేదీన జరగాల్సిన ఇంటర్వ్యూలు అనివార్య కారణాల వలన వాయిదా పడ్డాయని, అంగన్వాడీ ఆయా పోష్టులకు గతంలో దరఖాస్తు చేసుకున్న వారు 10.9.2025న ఉదయం 9 గంటలకు మౌఖిక ఇంటర్వ్యూ కొరకు ఆత్మకూరు ఆర్డీవో ఆఫీసులో హాజరు కావాలని సిడిపివో తెలిపారు. అంగన్వాడీ ఆయా పోష్టుకు దరఖాస్తునకు జతపరిచిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు ప్రధానంగా 10వ తరగతి, కులధృవీకరణ,స్థానికత, ఆధార్, రేషన్ కార్డ్, వికలాంగులైనచో డిజెబిలిటీ సర్టిఫికెట్లు తీసుకొని ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె తెలిపారు. నందికొట్కూరు-6లో 1(బిసి.సి.), మల్యాల 3లో 1, (బిసి.ఏ), సున్నంపల్లి-1 (ఈడబ్ల్యూఎస్), మాసపేట-1(ఓసి), ప్రాతకోట 4లో 1(ఓసి), లక్ష్మాపురం 1(బిసి.డి), గువ్వలకుంట్ల -2లో 1( ఎస్సీగ్రూప్-1) ఖాళీలు ఉన్నట్లు సిడిపివో తెలిపారు.

# నూతన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**తుగ్గలి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన్నగిరి హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకుల సమక్షంలో ఇటీవల డిఎస్సీ ఫలితాల్లో నూతన ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన టి.సుధాకర్(యస్ఏ), జి.స్వర్ణకుమారి(ఎస్జీటి), కే.రాధ(ఎస్జీటి), బి.స్రవంతి (ఎస్జీటి) లను పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతు సమాజంలో గురువుకు ఎనలేని ప్రాధాన్యత ఉన్నదని, వారి సేవలు సమాజంలో వెలకట్టలేనివని తెలిపారు. నూతన ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన వారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి విద్యార్థుల భవిషత్తుకు బాటలు వేయాలని అన్నారు. అలాగే టిడిపి పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు సంఘాల కృష్ణ మాట్లాడుతు గురుబ్రహ్మ గురువిష్ణు, గురుదేవోభవ అని పెద్దలన్నారని పేర్కొన్నారు. అమ్మనాన్నల తరువాత గురునువు స్థానం చాల గొప్పదన్నారు. దేశంలో పిల్లల భవిషత్ ఉపాధ్యాయుల చేతుల్లో ఉందన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసి విద్యార్థుల ఉన్నతికి కృషిచేయాలని ఆయన తెలిపారు. బి.లక్ష్మణస్వామి, ఓబులేసు, రాజు, హోటల్ మల్లి, సోమశేఖర్, అశోక్, కావలి, అంజి, గుంత తిరుపాల్, బొగ్గుల సుధాకర్, రాజేంద్ర, చంద్ర, గుంత శంకరయ్య పాల్గొన్నారు.

# ఎరువులు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు

**: మండల వ్యవసాయాధికారిణి జి.సుమతి**



**రుద్రవరం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మండలంలోని డీలర్లు యూరియాను కృత్తిమ కొరత సృష్టిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారిణి జి.సుమతి హెచ్చరించారు. మండలంలోని ఎరువులు,క్రిమిసంహారక మందుల డీలర్లతో స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో సోమవారం సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. సుమతి మాట్లాడుతూ మండలంలో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. యూరియా ప్రక్కదారి పడితే సహించేది లేదన్నారు. డీలర్లు తప్పనిసరిగా స్టాకు రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలు నిర్వహించాలని సూచించారు. వ్యవసాయ విస్తరణాధికారులు రాజు, ఫహీమాతబస్సుమ్, డీలర్లు, పాల్గొన్నారు.

# మైపర్ కళాశాలలో నేత్రదానంపై అవగాహన సదస్సు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మైపర్ ఫార్మసీ కళాశాలలో నేత్రదానం పక్షంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ కె.స్వాతి హాజరయి విద్యార్థులకు నేత్రదానం ప్రాధాన్య తపై విలువైన సందేశాన్ని అందించారు. డా.స్వాతి మాట్లాడుతూ ఒకనేత్రదాత జీవితం ముగిసిన తరువాత కనీసం ఇద్దరికి వెలుగునిచ్చే అవ కాశం ఉంటుంది. విద్యార్థులు, యువత నేత్రదానంపై చైతన్యం పెంచి సమాజంలో వెలుగును పంచా లని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని నేత్రదానంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. నేత్రదానంపై సంకల్పబద్ధతతో ముందుకు రావాలని విద్యార్థులు ప్రతిజ్ఞలు చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మైపర్ విద్యార్థులు సామాజిక బాధ్యతతో ముందడుగు వేస్తు నేత్రదానం వంటి మానవతా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం గర్వకారణ మన్నారు. నేత్రదానంపై ప్రమాణం చేస్తు అవగాహన ప్రతిజ్ఞ పత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.

# అన్నదాత రైతుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**కొత్తపల్లె, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** యూరియా కొరత, రైతాంగ సమస్యలపై మంగళవారం వైసీపీ చేపట్టే అన్నదాత రైతుపోరు కార్య క్రమానికి రైతులు పాల్గొని విజయవంతం చేయాలని జడ్పీటీసీ సభ్యులు సోమల సుధాకర్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కె సుధాకర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం వారు అన్నదాత పోరు, రైతన్నకు బాసటగా వైసీపీ వాల్‌పోస్టర్ విడుదల కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు సరైన సమయంలో యూరియాను అందించలేకపోవడం బాధకరమన్నారు. ప్రభుత్వం యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని బ్లాక్ మార్కెట్‌ను నియంత్రించాలని ఎరువులను పక్కదోవ పట్టిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, వర్షాలకారణంగా దెబ్బతిన్నప్రాంతాల రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాలన్న డిమాండ్‌లతో ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు చేపట్టే అన్నదాత రైతుపోరు కార్య క్రమంలో రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కో అప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఎంపిటిసి బాలరాజు, వైసీపీ నంద్యాల జిల్లా ఇంచార్జీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగయల్లయ్య, మండల వైసీపీ జనరల్ సెక్రెటరీ మునిరంగ, వైస్ ఎంపీపీ మహబూబ్ బాష, వైసీపీ పబ్లిసిటి విభాగం అధ్యక్షులు రహంతుల్లా, నారాయణరెడ్డి, బాబురెడ్డి, శ్రీనివాసులుయాదవ్, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు యాదవ్, అచ్చిరెడ్డి, శేఖర్, రత్నాకర్, రామిరెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు

# అక్షరంతోనే మానవుని మనుగడ



**క్రిష్ణగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** అక్షరాస్యతోనే మానవుని భవిష్యత్తు ఆదారపడి ఉన్నదని మండల యం.పి.డి.ఓ మోహన్ కుమార్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలోని కస్తూరిభా విద్యాలయంలో 59వ అక్ష రాస్యత దినోత్సవం జరిగింది. యం.పి.డి.ఓ మాట్లాడుతూ విద్య లేకుంటే మనిషికి విలువ లేదన్నారు. సమాజంలో ప్రతి అంశం విద్యతోనే ఆదారపడి ఉందన్నారు.గతంలో మట్టి మీద పాఠాలు నేర్పేవారు. అలా చదువుకొని ఐ.ఏ.యస్,ఐ.పి.యస్ ఉద్యోగాలు తెచ్చుకున్నారు.నేటి కాలంలో విద్యకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తు న్నారు.మీరు బాగ చదువుకొని మంచిగా రాణించాలని విద్యార్థీనీలకు సూచించారు.భవిష త్తులో ఇంజనీర్లుగా,డాక్టర్లుగా,సైంటిస్టుగా రాణించి దేశానికి ఉపయోగపడాలని సూచించారు. కస్తూరిభా పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్యస్రవంతి, వెలుగు ఏ.పి.యమ్ మహేశు, వయెజన శాఖ నుంచి ప్రతాప్, రమణయ్య, జాకీర్ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

# వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు మంత్రిచే ప్రత్యేక ప్రశంసా అవార్డు

**– ప్రజలకు సేవ చేసినందుకు దక్కిన గౌరవం.. – నిరంతరం ప్రజాసేవలో ముందుకెళ్తా..**
**– అవార్డు గ్రహీత, ఆదోని అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా**





**ఆదోనిలీగల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్‌చే ప్రత్యేక ప్రశంసా అవార్డు అందుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆదివారంనాడు కర్నూలులోని అవోపా భవన్‌లో అవోపా విద్యా నిధి రజతోత్సవ సంబరాల సభలో ప్రశంసా అవార్డును తాను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ చేతులమీదుగా అందుకోవడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తించి అవార్డు అందించడం సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు సేవ చేస్తానని ఆయన తెలిపారు. ప్రజలకు సేవ చేసినందుకు దక్కిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు ప్రశంసా అవార్డు రావడం పట్ల అవోపా సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. మున్ముందు మరిన్ని అవార్డులు పొందాలని అవోపా సభ్యులు ఆకాంక్షించారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ప్రిన్స్ సేవా సమితి సన్మానం



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి మించిన వరం లేదని, ఈ వృత్తి ఎంతో గొప్పదని ఎంఇఓ ఆంజినేయులు, పత్తికొండ ఎంఇఓ రాజారాం మోహన్ లు అన్నారు. ప్రిన్స్ స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో 27 వసంతాల పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం స్థానిక జూనియర్ కళాశాల వేదికపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన నాగేంద్ర కుమార్, వ్యాయమ ఉపాధ్యాయులుగా నరసింహరాజు, దోర్నాల శ్రీనివాసులతో పాటు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్19 విభాగంలో కర్నూలు, నంద్యాల జిల్లాలకు కార్యదర్శిగా ఎన్నికైన కమ్మరి రాఘవేంద్ర లను ఎంఈఓ ఆంజినేయులు, రాజారాంమోహన్, ప్రిన్స్ సేవా సమితి అధ్యక్షుడు వహాబ్, బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యుడు, ఫుట్ బాల్ అసిసియేషన్ అధ్యక్షుడైన వాల్మీకి రామకృష్ణ నాయుడు ల చేతుల మీదుగా శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఎం ఈ ఓ లు మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించినప్పుడు ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు లభిస్తుందని కొనియాడారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపును పొందాలని కోరారు. ప్రతి వ్యక్తికి తల్లి, తండ్రి తర్వాత మూడో దైవం గురువేనని పేర్కొన్నారు. సన్మాన గ్రహీతులు నరసింహారాజు, రాఘవేంద్ర, కుమార్, శ్రీను లు మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సేవలు అందిస్తున్న వహాబ్ బాష అలియాస్ ప్రిన్స్ వహాబ్ ను ప్రత్యేకంగా కొనియాడారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లుక్మాన్, వై.ఎఫ్.సి కోచ్ మాబుసాబ్, హెడ్ మాస్టర్ నాగరాజు, శ్రీధర్, ఎన్.ఐ.ఎస్ సభ్యుడు ఈరన్న, పియిటీలు వెంకటేష్, లతీఫ్, బసవరాజు, శ్రీరామ్, అథ్లెటిక్ కోచ్ మల్లి, కర్ణాకర్ రెడ్డి, అంజి పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలి

**: ఈ క్రాప్ తోనే పంటలకు భీమా, మద్దతు ధర, నష్ట పరిహారం మండల వ్యవసాయ అధికారిని సుచరిత**



**పెద్దకడబూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** 2025 ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతులు తమ పంటలను ఈ క్రాప్ తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని అలా చేయించుకున్న రైతులకే ప్రభుత్వ పథకాలు అందుతాయని మండల వ్యవసాయ అధికారిని సుచరిత రైతులను కోరారు. సోమవారం మండలంలో ఆయా గ్రామాల్లో జరుగుతున్న పంటలు నమోదును పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పంట సాగు చేసిన రైతులందరూ రైతు సేవ కేంద్రాల్లో తప్పనిసరిగా ఈక్రాప్ పంట నమోదు చేసుకోవాలని పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా, మద్దతు ధర, నష్టపరిహారం అందుతాయని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి రైతు తమ పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలన్నారు. భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించామని అందుకు సంబంధించిన ఫోటోలు వివరాలు ఇలా ఉన్నత స్థాయి అధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. రైతులు తమ పంట చేతికి వచ్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం



**హోళగుంద, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, కూటమిపాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వీరన్న గౌడ్, ఆలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పంపాపతి, టిడిపి నాయకులు జాకీర్, అబ్దుల్ సుభాన్, డి ఎస్ బాషా, సి బి ఎన్ ఆర్మీ మోయిన్, ఈరప్ప లు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ కొత్తగా వేసిన చిన్నహేట రోడ్డు ను వారు పరిశీలించామన్నారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి రాష్ట్రంలోనే మారుమూల పశ్చిమ మండలమైన హోళగుంద మండలంలో రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. రూ.4.75 కోట్ల రూపాయలతో మండల పరిధిలోని హోన్నూర్ క్యాంప్ గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టడం, చిన్నహ్యాట రోడ్డు నిర్మాణానికి రూ.3.60 కోట్ల రూపాయలు కేటాయించి శరవేగంగా రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండల వ్యాప్తంగా దాదాపు మూడు కోట్ల రూపాయలతో గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎన్నో రోజులుగా మండలానికి అతిపెద్ద సమస్యగా మారిన హోళగుంద ధణపురం రోడ్డు నిర్మాణానికి 14 కోట్ల రూపాయలతో అధికారులు ప్రతిపాదనలు పంపారని, త్వరలోనే ఆ రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. కొంతమంది వైసీపీ నాయకులు, పొలిటికల్ టూరిస్టులు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. కూటమిపాలనలో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద చెరువు సమస్య పరిష్కరించాలి



**ఆదోని రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** పండగలు పెద్ద చెరువు హైకోర్టులో పెండింగ్ ఉన్న సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కే వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పండగల గ్రామం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు బైక్ తాసిల్దార్ రమేష్ కు ఉన్నత పత్రం అందజేశారు. వారు పాండవగల్ గ్రామంలోని సర్వే నంబర్ 135లో 20 ఎకరాల పెద్ద చెరువు సమస్యను ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఎమ్మెల్యే ఆదోని అన్ని విషయాలపై మాట్లాడుతారు కానీ పాండవగల్ పెద్ద చెరువు విషయంపై కూడా దృష్టి పెట్టి ఈసారి అసెంబ్లీలో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల ముందు గ్రామానికి వచ్చినప్పుడు చాలా చిన్న సమస్య గెలిచిన వారంలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికి 15 నెలలైనా సమస్యను మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు రెవెన్యూ అధికారులు పెద్ద చెరువు సమస్య ఎప్పటికప్పుడు కేసు పురోగతి విషయంపై గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు జె.రామాంజనేయులు,మండల కమిటీ సభ్యులు పాండురంగ,కార్యదర్శి గోవిందు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సెల్యూన్స్ షాపులను.. అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి



**చిప్పగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కార్పొరేట్ సెల్యూన్స్ షాపులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామి దాస్ పేర్కొన్నారు. సోమవారం నాయి బ్రాహ్మణుల సంఘం,క్షవరవృత్తి దారుల సంఘం అనంతపురం జిల్లా కన్వీనర్ బజంత్రీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో కార్పొరేట్ సెల్యూన్స్‌ను ఇతర బీహార్ రాష్ట్రాల నుంచి వచ్చి గుంతకల్ టౌన్ నందు కార్పొరేట్ సెల్యూన్స్ ఆధ్వర్యంలో గుంతకల్లు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కేవల్ స్వామిదాస్, కర్నూలు జిల్లా చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇతర వ్యక్తులను పెట్టి ప్రారంభించడం వలన ఇక్కడ ఉన్న క్షవర వృత్తితో జీవనం సాగిస్తున్న మంగలి కులస్తులకు కార్పొరేట్ సెలూన్స్ వల్ల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉంది. కావున స్థానిక ప్రభుత్వాధికారులు ఈ సమస్యపై చొరవ చూపి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్పొరేట్ సెలూన్స్ షాపులను అరికట్టుటకు చర్యలు తీసుకొని స్థానిక గుంతకల్ పట్టణ లో క్షవర వృత్తితో జీవనం చేయుచున్న కుటుంబాలకు న్యాయం చేయదురని జిల్లా కలెక్టర్ , స్థానిక ఆర్ డి ఓ , స్థానిక ప్రజా ప్రతినిధులను మెమొరండంతో విజ్ఞప్తి చేశారు. కుల సంఘాల నాయకులైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మాదిగ, సంచార జాతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి వై శ్రీనివాసులు, వాల్మీకి సంఘం గుంతకల్ టౌన్ అధ్యక్షులు ఎల్లప్ప రజక సంఘం రాష్ట్ర నాయకులు చాకలి దేవేంద్రప్ప ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యదర్శి జెన్నె మస్తాన్, నాయి బ్రాహ్మణుల సంఘం గుంతకల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మినారా యణ కార్యదర్శి వేణు నాయకులు మాణిక్యం బ్రహ్మయ్య అజయ్ జయరాం డివైఎఫ్ఐ నాయకులు సాకే నాగరాజు, వెంకటేష్ రామాంజనేయులు రమేష్ లీలా కుమార్, శీను, యశ్వంత్ పాల్గొన్నారు.

# డెంగీ, మలేరియా వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**ఆలూరు రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జిల్లాలోని ఏగ్రామంలోను ప్రజలు డెంగ్యూ, మలేరియా, తదితర వ్యాధులకు గురికాకుండ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని మలేరియా జిల్లా నివారణ అధికారి నూకరాజు సూచించారు. ఆయన సోమవారం ఆలూరు మండలంలోని మెల్లగావెల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు అందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ల్యాబ్‌లో అందిస్తున్న సేవలను అభినందించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. డా.మల్లేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ పురుషోత్తం, హెడ్ నర్సు రాధా, స్టాఫ్‌నర్సు రమాదేవి, ఎఎన్ఎంఎస్ నాగవేణి, చంద్రకళ ఆశాలు పాల్గొన్నారు.

# హోసూరు గ్రామానికి హంద్రీనీవా తూము ఏర్పాటు చేయాలి..





**పత్తికొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు సాగు విస్తీర్ణంలో పెద్దగ్రామము కావున ఈ గ్రామానికి హంద్రీనీవా తూమును ఏర్పాటు చేసి పదివేల ఎకరాలకు నీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాటుపడాలని రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గంగన్న ఆధ్వర్యంలో రైతు సంఘం గ్రామశాఖ సమావేశం ఏర్పాటు చేశారు. సిద్దయ్యగౌడ్, మధు పాల్గొని మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో ఎన్నోసార్లు ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలోనైనా రైతులకు న్యాయం జరగాలని వెంటనే తూము ఏర్పాటుకు అధికార పార్టీ నాయకులు కృషి చేయాలని వారు కోరారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఆందోళనలు చేపడుతామన్నారు. 13 మందితో కలిపి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా మధు రాజశేఖర్, ఉపాధ్యక్షుడుగా నరసింహారెడ్డి, సభ్యులు నియమితులయ్యారు.

# ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా యూరియా అందడం లేదు

**– సకాలంలో ఎరువులను అందించి రైతులను ఆదుకోవాలి**





**అవుకు రూరల్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా రైతులకు యూరియా అందకపోవడం విడ్డూరంగా ఉందని సిపిఐ నాయకులు అవుకు కార్యదర్శి నాగాంజనేయులు, వెంకటరమణ, వేములపాడు సుబ్బరాయుడు లు విమర్శించారు. సోమవారం వారు మాట్లా డుతూ అవుకు మండలంలో యూరియా కొరకు రైతులు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఈవిషయం ప్రతి అధికారికి ప్రతి నాయకులకు తెలియును. రైతు భరోసా కేంద్రాల్లో రైతులు తమ పేర్లు నమోదుచేసుకు న్నప్పటికి నిజమైన రైతులకు ఎరువులు, యూరియా అందడం లేదు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్న సమయంలో రైతులు బ్లాక్ మార్కెట్‌లలో ఎరువుల బస్తామీద అదనంగా రూ.100ల నుండి రూ.200ల వరకు డీలర్లు అమ్ముకుంటున్నారు. నంద్యాల జిల్లాకు వస్తున్నటువంటి 4500 టన్నుల మెట్రిక్ ఎరువులను మండలాల వారిగా అవుకు మండలానికి రావాల్సినటువంటి కాంప్లెక్స్ ఎరువులను అవుకు మండల ఎమ్మార్వో చొరవతో తీసుకురాగలని ఆశిస్తున్నాం. మండలం లోని రైతు లందరికి కాంప్లెక్స్ ఎరువులు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. ప్రతి ఫర్టిలైజర్స్ షాపు యజమానులు రైతులు కొనుగోలు చేసినటువంటి ఎరువుల బిల్లులు కంప్యూటర్ ద్వారా బిల్లులు రైతులకు అందించాలన్నారు. సిపిఐ నాయకులు సునీల్, అందే రమేష్, ఎం రజాక్ బాష, అవుకు మండల రైతులు పాల్గొన్నారు.

# వృద్దులకు దుస్తులు పంపిణి



**పత్తికొండ, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు స్వర్గీయ ప్రహ్లాదరెడ్డి 5వ వర్ధంతి సంధర్భంగా సోమవారం వారి కుటుంబ సభ్యులు భార్య విజయలక్ష్మి, కూతురు సౌందర్య, అల్లుడు సుధర్శన రెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. పత్తికొండ పట్టణంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులందరికి దుస్తులను మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, రమణారెడ్డి, శ్రీనవాసరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పంపిణీ చేశారు. మాజీ ఎంపిపి మాట్లాడుతు ప్రహ్లాదరెడ్డి మృతి పట్ల అటు కుటుంబం ఇటు వైసిపి పార్టీకి తీరని నష్టం జరిగిందన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానందిలో సంప్రోక్షణ పూజలు



**మహానంది, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్ర ంలో సోమవారం ఉదయం సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేసిన విషయం తెలిసిందే. తెల్లవారు జామున ఆలయాన్నిశుద్ధిచేసి వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ భట్, హనుమంతు శర్మ, ఉప ప్రధాన అర్చకులు కొమ్మెద్ది శంకరయ్యల ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాసరెడ్డి అదేశాల మేరకు గణపతిపూజ, పుణ్యాహవచణం, సంప్రోక్షణ చేసి ప్రాతకాల కైంకర్యాలు నిర్వహించి భక్తులకు దర్శన సౌకర్యం కల్పించారు.సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగ పుల్లయ్య పాల్గొన్నారు.

# విద్యార్థి మృతిపై విచారణ జరపాలి..!

**– జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి వెంపెంట రాంబాబు**



**డోన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని బిసి కళాశాల స్థాయి హాస్టల్‌లో ఎస్.శ్యామ్‌ప్రసాద్ అనే ఇంటర్ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని విద్యార్థి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని స్థానిక పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి కేసు నమోదు చేయాలని జాతీయ బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి వెంపెంట రాంబాబు అన్నారు.విద్యార్థి మృతిపై హాస్టల్ వార్డెన్ మేరి నిర్లక్ష్యం కనిపిస్తుందని వార్డెన్‌పై కూడా విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డోన్ తహశీల్దార్, సిఐను ఆయన కోరారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థి మృతదేహాన్ని సందర్శించి, విద్యార్థి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి రామక్రిష్ణ, జిల్లా బీసీ సీనియర్ నాయకులు పీసీ బలరాం, సానిక బీసీ నాయకులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల ఎదుగుదలను ఓర్వలేకనే.. వైసీపీ ఫేక్ ప్రచారాలు



**కోడుమూరు,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** గత నలభైఏళ్ల చరిత్రను తిరగరాసిన తమ నేత జిల్లా కెడిసిసి అధ్యక్షుడు,తెలుగుదేశం సినియర్ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు ఫేక్ రాజకీయ ప్రచారాలు చేస్తున్నారని స్థానిక టీడీపీ నాయకులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం కోడుమూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్థానిక టీడీపీ మండల కన్వీనర్ అనుగొండ రామక్రిష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు,అంగన్‌వాడీ మండల అధ్యక్షులు రవీంద్రగౌడ్,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఎల్లప్పనాయుడు,గోరంట్ల మధులు మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో పసుపు జెండాను ఎగుర వేయడంతో వైసీపీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. గత ఎన్నికల్లో ప్రజల చేతుల్లో దెబ్బతిన్న వైసీపీ పార్టీ మళ్లీ 15 నెలల తరువాత జనంలోకి వచ్చేందుకు ఆ పార్టీ నాయకులు కుట్రపూరితమైన రాజకీయాలకు దిగుతున్నారని ఎద్దేవా చేశారు. గత వైసీపీ హయంలో చేపట్టిన పథకాలకు జనం నుంచి ఎలాంటి స్పందన రాలేదని అందుకే ఆ పార్టీని ప్రజలు ఓటుతో తగిన బుద్ది చెప్పారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం సాధించిన ఘన విజయాలతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా టీడీపీ సత్తా చాటి తమ నేతలు డి.విష్ణువర్ధన్‌రెడ్డి,కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిలు కూటమి ప్రభుత్వానికి గిఫ్టుఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ రైతాంగంకు సాగు నీటి ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు యుద్ధప్రాతిపదికనగా చర్యలు తీసుకోవడంతోనే ఇక్కడ రైతుల సాగు నీటిపై ఎలాంటి ఇబ్బందుల్లేవన్నారు. నియోజకవర్గం కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధివైపు తీసుకుపోతామన్నారు. స్థానిక టీడీపీ నాయకులు గోపాల్‌నాయుడు, మాలమునుస్వామి, బలరామ్, క్రిష్ణాపురం శంకర్‌రెడ్డి, పురుసోత్తమ్‌రెడ్డి, ప్యాలకుర్తి వెంకటేశ్వర్లు, వర్కూరు అయ్యప్ప, మోడల్ స్కూల్ చైర్మన్ మధు పాల్గొన్నారు.

# 15 నెలల కూటమి పాలనతో.. 15 ఏళ్ల భవితకు పునాది : మంత్రి బీసీ

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** ప్రజలకు సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలన అందించడంలో గత 15 నెలల్లో కూటమి ప్రభుత్వం సూపర్ సక్సస్ అయ్యిందని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి, కష్టాలను ఎదురీది, సూపర్ 6 ను సూపర్ సక్సస్ చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదేనని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు... ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతుంటే, వైసీపీ నేతల్లో నేడు గుబులు మొదలయ్యిందన్నారు.. దీంతో రాష్ట్రంలో ఏదో జరగకూడనిది జరిగిపోతుందని, పదేపదే తన సొంత మీడియా, సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని అభివృద్ధి నిరోధకారిగా మారి వైసీపీ కూటమి ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసే పనిలో నిమగ్నమై ఉంది.. కానీ క్షేత్రస్థాయిలో ప్రజలు మాత్రం వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మే పరిస్థితి ఎంతమాత్రం లేరనే విషయం ఇప్పటికైనా గుర్తించాలన్నారు...రాష్ట్రంలో వైసీపీ ప్రధాన



రాజకీయ ప్రత్యర్థిగా ఉన్నప్పటికీ, భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రాభివృద్ధి విషయంలో అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు.. కేవలం తన ఉనికి కాపాడుకోవడం, స్వార్థ రాజకీయాల కోసం.. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే ఔత్సాహిక పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలను సైతం వైసీపీ మార్కు బ్లాక్ మెయిల్ రాజకీయాలతో అడ్డుకుంటుంది.. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు కనీస మౌలిక అవసరాలను కూడా అందించలేని దయనీయ స్థితిలో చేష్టలుడిగి చూస్తూ ఉన్న వైసీపీ ప్రభుత్వం.. నేడు క్షేత్ర స్థాయిలో జరిగే ప్రతీ అంశానికి స్పందించే కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం దురదృష్టకరం.. ఉల్లి రైతులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులకు సహకరిస్తుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వమే రూ. 1200 కు క్వింటాళ్ల ఉల్లిని కొనుగోలు చేస్తుందన్నారు. అంతకు మించి ఉల్లి ధర తగ్గకుండా చూడాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం జరిగింది. 14 ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు 4 శాతం నిధులు ఆరోగ్య శాఖకు కేటాయించాల్సి ఉండగా, గత 5 ఏళ్లలో కేవలం 1 శాతం నిధులు కేటాయించిన జగన్ మోహన్ రెడ్డి పేదలకు వైద్య సేవలు, మెడికల్ సీట్ల గురించి మాట్లాడుతుండటం చూస్తే, దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందన్నారు.. 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తెచ్చానని చెప్పుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో ఒక్క మెడికల్ కాలేజీ నిర్మాణం కూడా పూర్తి చేసిన పాపాన పోలేదన్నారు.. మెడికల్ కాలేజీల నిర్మాణానికి 5 ఏళ్లలో 17 శాతం నిధులు కూడా ఖర్చు పెట్టని జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తెచ్చానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



**ఆదోని,సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.1. ఆదోని పట్టణంలో గత 30 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నాము, కానీ ఇప్పటివరకు ఇంటి స్థలం కానీ లేదు దయతో విచారణ చేసి ఇంటి పట్టా మంజూరు చేయాలని ఆదోని పట్టణానికి చెందిన వై రాజేశ్వరి అర్జీ సమర్పించుకున్నారు.2. ఆదోని డివిజన్లో రైతులకు ఈ క్రాప్ బుకింగ్ పూర్తి స్థాయిలో చేయాలని రైతులను అన్ని రకాలుగా సహాయ సహకారాలు అధికారులు అందించాలని ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన అడివేశ్ అర్జీ సమర్పించుకున్నారు.3. మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి చెందిన లలితమ్మకు సంబంధించి సర్వే నంబర్ 476/బి2 నందు 1.05 ఎకరాల భూమి ఉండగా రీసర్వేనంతరం ఆన్లైన్లో వేరే వారి పేరు చూపిస్తున్నది. దయతో విచారణ చేసి నా యొక్క పేరును ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి కే. వసుంధర , డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు ,డిఎల్పిఓ తిమ్మక్క, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డీఈవో వెంకటరమణ రెడ్డి, ఆర్డీవో కార్యాలయపు పరిపాలన అధికారి రమాదేవి, ఉప తహశీల్దారు బాబు, పౌరసరఫరాల శాఖ ఉప తహశీల్దార్ రుద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి.



**ఎమ్మిగనూరు రూరల్ సెప్టెంబరు 8,ప్రభాతవార్త :** పేదలకు సామాన్యులకు ప్రభుత్వం నాణ్యమైన వైద్యం అందించే బాధ్యత ఎంతైనా ఉందని ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ బుట్టా రేణుక అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వారు పరిశీలించి, రోగులతో వైద్యం, సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలకు,సామాన్యులకు వైద్యం సక్రమంగా అందడం లేదని వారు అన్నారు. వైసీపీ హయాంలో పేదల ఇంటికే వైద్య సేవలు అందిచడం జరిగిందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యులు,పరికరాలు,సౌకర్యాలు కల్పించి పేదల ఆరోగ్యానికి అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కామార్తి నాగేశప్ప, ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, జిల్లా అధికారి ప్రతినిధి సునీల్ కుమార్, కౌన్సిలర్లు ,నాయకులు పాల్గొన్నారు.

## పల్లెల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతే ప్రభుత్వ లక్ష్యం

**నందికొట్కూరు,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:**



పల్లెల పరిశుభ్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు నియోజక వర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లె గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన మ్యాజిక్ డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికాఆరం చేపట్టాకదశలల వరిగా సమస్యలను పరిష్కారిస్తున్నామని, తాజాగా మురుగునీటి పారుదలపై దృష్టిపెట్టామని దాదాపు 2400 మీటర్లకు ప్రతిపాదనలు ఇస్తే ప్రస్తుతం 400 వరకు మ్యాజిక్ డ్రైనేజీ పనులు చేపట్టామని దీంతో భూగర్భజలాల పెరుగుదల, పారిశుధ్య నిర్వహణ భారం తగ్గడమే లక్ష్యంగా మ్యాజిక్ డ్రైయిన్ల ప్రాజెక్ట్కు శ్రీకారం చుట్టడమైందని,పల్లెల్లో డ్రైయినన్ల నుండి వచ్చే నీరు జలవనురును కలుషితం చేయకుండా భూమిలోనే ఇంకకిపోయేలా ఈ విధాన్నా రూపొందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఆష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లుయాదవ్, దామోదర్రెడ్డి, మార్కెట్యార్డు డైరెక్టర్ మాంద్ర సురేంన్రాథ్రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**సి.యం. సహాయ నిది చెక్కుల పంపిణి :** రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఏడు మందికి మంజూరు అయిన చెక్కులను నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత పోరును విజయవంతం చేయండి

**ఆలూరు రూరల్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త**



వైయస్ఆర్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్మోహన్రెడ్డి ఆదేశాలమేరకు ఈనెల 9 ఉదయం రైతులను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలుపుతూ వైకాపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాతపోరును విజయవంతం చేయాలని ఆలూరు ఎంఎల్ఏ బుసినేవిరుపాక్షి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ పత్తికొండలోని అంబేద్కర్సర్కిల్ దగ్గర నుంచి ర్యాలీగా వెళ్లి పత్తికొండ ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం వైకాపా పత్తికొండ మాజీ ఎంఎల్ఏ కంగాటిశ్రీదేవి, ఆలూరు ఎంఎల్ఏ బుసినే విరుపాక్షి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జిల్లా, రాష్ట్రపార్టీ కమిటీ సభ్యులు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ మండల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, సోషల్మీడియా వారు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బుసినే విరుపాక్షి కోరారు.

## అయ్యా ఈ కుక్కల నుండి కాపాడండి

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 8,ప్రభాతవార్త**



పట్టణంలో ఏ వీదిలో చూసి వీది కుక్కలు పెట్రేగి పోతున్నాయి. వర్షాకాలము కావడముతో మందుల, మందలుగా వీదులు వెంట తిరుగుతు విలయతాండవము చేస్తున్నాయి.వాటిని పక్కకు తోలడానికి ఎవరైన ప్రయత్నిస్తే వారిపై దాడి చేస్తున్నాయి. ఇక రాత్రి సమయాల్లో విపరీతము అరుస్తు వీదుల వెంట తిరుగుతూ జనానికి నిద్ర లేకుండా చేస్తున్నాయి. గతంలో ఇలాగే కుక్కలు బెడద అదికమైతే గ్రామపంచాయితీ వాటికి ఇంజెక్షన్ వేసి తరలించారు. కావున మరో మారు గ్రామ పంచాయితీ కుక్కలను తరలించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

# బాలల పరిరక్షణ మనందరి బాధ్యత : జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది

**కర్నూలు సెప్టెంబర్ 08 ప్రభాతవార్త ప్రతినిధి:** బాలల పరిరక్షణ మరియు హక్కులు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి కబర్ధి పేర్కొన్నారు. బాలల న్యాయము మరియు బాలల రక్షణ చట్టాల అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు న్యాయ సేవా సదన్ నందు బాలల న్యాయం మరియు బాలల రక్షణ చట్టాల అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కబర్ధి మాట్లాడుతూ బాలల రక్షణ కేసులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరమని చెప్పారు. పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,హెల్త్ డిపార్ట్మెంటు, రెవెన్యూ డిపార్ట్మెంట్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లతో సమన్వయం చేసుకొని పిల్లల కేసులుత్వరగా




పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. పోక్సో కోర్టు జడ్జి రాజేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పిల్లలు ద్వితీయ బాధితులుగా మారకుండా చూడాలని కోరారు. కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ పిల్లల ప్రయోజనాల కోసం అన్ని పోలీస్ స్టేషన్ లలో ప్రత్యేక చైల్డ్ హెల్ప్ డెస్క్ లను న ఏర్పాటు చేయాలని కోరారు. పిల్లల కొరకు స్నేహపూర్వక కోర్టు గదులను సృష్టించడం మరియు విచారణ సమయంలో బాధితులకు మానసిక సామాజిక మద్దతు కల్పించడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. జువేనైల్ జస్టిస్ బోర్డు జడ్జి అనిల్ కుమార్ మాట్లాడుతూ జువేనైల్ జస్టిస్ బోర్డు ముందు చట్టానికి విరుద్ధంగా ఉన్న పిల్లలు నిర్ణీత వ్యవధి లోగా హాజరపరిచేలా చూడాలని కోరారు. పిల్లల వయసు నిర్ధారణలో జాప్యం లేకుండా చేస్తే కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ వెంకట నారాయణమ్మ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా, డిస్టిక్ ఇమ్మనైజేషన్ ఆఫీసర్ నాగప్రసాద్, నంద్యాల అడిషనల్ డిస్టిక్ అండ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శారద బాయి,కర్నూలు మరియు నంద్యాల జిల్లాల డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ శారద స్వప్న, జువేనైల్ జస్టిస్ బోర్డు మెంబర్స్ మాధవి, సునీత మరియు ఉమ్మడి జిల్లాల ప్రత్యేక జువేనైల్ పోలీస్ యూనిట్ , బచ్పన్ బచావో ఆందోళన్ ఎన్జీవో అధ్యక్షులు మోనిక, యన్ జి ఓ లు పాల్గొన్నారు.

# అమ్మో విషజ్వరాలు.. మంచం పట్టిన రేనాటి గడ్డ

**: ఇంటికి ఇద్దరు, ముగ్గురు జ్వరపీడితులే**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 8,ప్రభాతవార్త**

కోవెలకుంట్ల సబ్ డివిజన్ పరిదిలో విషజ్వరాలు పట్టిస్తున్నారు. ప్రవేటు, ప్రభుత్వం అసుపత్రులు జ్వరపీడితులతో కిక్కిరిస్తున్నారు. ప్రతి గ్రామంలో ఏ ఇంటిని కదిలించిన అ ఇంట్లో ఇద్దరులేక ముగ్గురుని విషజ్వరాలు పట్టిపీడిస్తున్నారు. అయితే మలేరియా కాదు కాని డెంగ్యూ కూడా పట్టణంలో సోకడముతో ఇక్కడ వైద్యులు డాక్టరు చంద్రశేఖరరెడ్డి అ కేసును నంద్యాలకు తరలించారు. ఇక్కడ జ్వరపీడితుల విషయంనపై జిల్లా కలెక్టరుయ రాజకుమారి అరా తీశారు. అందులో బాగంగా తహావీలుదారు పవన్కుమారర్డె అదివారము తనికీ చేయగా అక్కడి వైద్యులు డాక్టరు చంద్రశేఖరరెడ్డి వైరల్ ఫివర్సు ఉన్నాయని అంగికరించారు. అయితే ఈవిషజ్వరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. సోమవారము ఓపి కూడా దాదాపు 200మందికి పైగా ఈ విషజ్వరాలు బారీన పడి వైద్యం కోసం క్యూలో నిలబడ్డారు. అక్క



ప్రభుత్వం అసుపత్రాలోనే ఇంత ఓపి ఉంటే ఇక్కడున్న ప్రవేటు వైద్యశాలు పూర్తిగా కిక్కిరుస్తున్నాయి. ముఖ్యంగా గ్రామాల నుండి ప్రభుత్వం వైద్యశాలు రోగుల సంఖ్యము విపరీతముగా వస్తున్నారు. గతంలో కంటే ప్రస్తుతము ఇక్కడ పనిచేస్తున్న చీఫ్డాక్టరు చంద్రశేఖరరెడ్డి చిన్నపిల్లలకు చేస్తు వైద్యము చాలా మెరుగుగా ఉండముతో అలాగే పెద్దలకు కూడా ఈయన అందించే వైద్యము బాగా పని చేయడము కోవెలకుంట్ల ప్రభుత్వం ఓపి విపరీతముగా పెరిగింది.దీనికి తోడు ప్రస్తుతము వైరల్ పివర్స అదికము కావడముతో ప్రవేటు వైద్యశాల్లో ముక్కుపిండి బారీ ఫీజులు లాడుతుండముతో సామాన్య, మద్యతరగతి జనము మొత్తం ప్రభుత్వం వైద్యశాలను అశ్రయిస్తున్నారు. ఈ విషజ్వరాలు ఇంత ప్రభలిన ప్రభుత్వము మాత్రమే గ్రామాల్లో ప్రత్యేక వైద్యశిబిరలు ఎందుకు పెట్టడము లేదిదనేది అంతు చిక్కని ప్రశ్నలుగా మారాయి.తూతూ మంత్రముగా అదివారము అయిన కూడా మండల మెజిస్టేట్ వచ్చిన తనికీ చేశారు.ముఖ్యంగా పల్లె పారిశుద్య లోపము వల్లనే ఈ విషజ్వరాలు ప్రభలు తున్నాయని వైద్యులు అంటున్నారు. దీనిపై జిల్లా యంత్రాంగము స్వచ్ఛఅంద్రా.కార్యక్రమము తూతూ మంత్రముగా కాకుండా గ్రామాల్లో ఉన్న మురికి కుంటల్లో, మురికి కాలువల్లో వృదా అయిల్తో పాటు డ్రైనేజిలో స్ప్రేరే చేయించి ప్రజలను విషజ్వరాలు బారీనుండి కాపాడాలను జ్వరపీడితులు కోరుతున్నారు.

# పీపీపీ విధానం వల్ల ప్రతిభ ఉన్న విద్యార్థులకు నష్టం

**పీపీపీ విధానం అములు చేస్తే పోరాటాలకు సిద్ధం : ఏఐఎస్ఎఫ్**

**కర్నూలు సెప్టెంబర్ 08 ప్రభాతవార్త ప్రతినిధి :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో కర్నూల్ నగరంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సమావేశం లో వైద్య రంగ లో సముల మార్పుకు శ్రీకారం చుట్టింది పీపీపీ విధానం తో ప్రతిభ ఉన్న ఎస్ సి,ఎస్ టి, బి సి, మైనార్టీ, ఓబీసీ, విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతున్నారు. ఈ నిర్ణయం తక్షణమే వెన్నకి తీసుకోవాలి అని ఆంధ్రప్రదేశ్లోని ప్రభుత్వ వైద్య కళాశాలల నుండి వేలాది మంది వైద్యులు వైద్య విద్యనభ్యసించి, భారతదేశంలోనూ మరియు ప్రపంచవ్యాప్తంగా వైద్య రంగంలో ప్రతిష్టాత్మక స్థానాలను సాధించారు. గత దశాబ్ద కాలంలో భారతదేశంలో ప్రభుత్వ వైద్య కళాశాలలు మరియు ఆసుపత్రులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ధోరణి వేగవంతమైంది. ఆంధ్రప్రదేశ్ (ఏపీ) ప్రభుత్వం ఇటీవల 10 కొత్త వైద్య కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు దీర్ఘకాలిక నియంత్రణకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ప్రభుత్వానికి ఏపీలో బలమైన ప్రజా వ్యతిరేకత ఎదురవుతోంది, దీని ప్రభావం రాష్ట్రాన్ని అధిగమించి దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ప్రజారోగ్య వ్యవస్థలను ప్రయివేటీకరించడం ప్రజా వ్యతిరేక నిర్ణయంఅని 2025 ప్రారంభంలో, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను పబ్లిక్ప్రైవేట్ భాగస్వామ్య (పి పి పి ) మోడల్లో అభివృద్ధి చేసి, వాటిని ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలని ప్రకటించింది. మార్చి 5, 2025న, రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ నిర్ణయాన్ని శాసనసభలో తెలిపారు. బీవీ 107 మరియు బీవీ 108 ఆదేశాల ద్వారా సెల్ఫ్ ఫైనాన్సింగ్ సీట్ల సంఖ్యను పెంచి, ఎం బి బి ఎస్ విద్యార్థులకు సంవత్సర ఫీజు "రూ.12 లక్షల నుండి రూ. 20 లక్షల"కు పెంచారు. దీనివల్ల ప్రభుత్వ వైద్య కళాశాలల్లో వైద్య విద్య ఖర్చు దాదాపు రూ. 1 కోటికి చేరుతుంది. సగటున రూ. 500 కోట్లతో ప్రభుత్వ నిధులతో నిర్మించిన 17 కొత్త వైద్య కళాశాలల్లో 10 కాలేజీలను 66 సంవత్సరాల పాటు నామమాత్ర ఫీజుకు ప్రైవేట్ సంస్థలకు లీజుకు ఇవ్వాలని ప్రతిపాదించారు.ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను ప్రయివేటీకరించడం వల్ల జరిగే నష్టం ఉందని ఆరోగ్య కార్యకర్తలు, పౌర సమాజాలు, విద్యార్థి సంఘాలు, వైద్య నిపుణులు, మరియు ప్రజలు ప్రభుత్వ మెడికల్




కళాశాలల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. " అని ఈ పి పి పి విధానం మోడల్ రాష్ట్రంలో ఆరోగ్య సేవలు మరియు వైద్య విద్యకు గట్టి దెబ్బ పి పి పి విధానంలో, ప్రభుత్వం 80 వ్యయాన్ని (రాష్ట్ర, కేంద్ర నిధుల ద్వారా) భరిస్తుంది, ప్రైవేట్ ఆపరేటర్ కేవలం 20 మాత్రమే "కంట్రిబ్యూట్ చేస్తారు. అది కూడా ప్రభుత్వ భూమిని తాకట్టు పెట్టి సమకూర్చుకోవచ్చు. ఈ ఆర్థిక భారం విద్యార్థులు మరియు రోగులపై పడుతుంది. పీపీపీ విధానం ఎట్టి పరిస్థితి లో ఈ రాష్ట్రము లో అడ్డుకుంటాం అని వైద్య విద్యార్థులను కలుపుకొని బలమైనా పోరాటాలకు కొనసాగిస్తాం అని ఆయన హెచ్చరించారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.అభి,సి.అశోక్, నగర్ ఉపాధ్యక్షులు వరుణ్, నగర నాయకులు సాయి, అంజి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**- పట్టా భూమిగా తేల్చిన అధికారులు**

**- పట్టా భూములకే రక్షణ కరువైతే.... ప్రభుత్వ భూముల సంగతేంటి**

**మంత్రాలయం, సెప్టెంబరు8, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో కబ్జాకు గురైన స్థలాన్ని రెవెన్యూ అధికారులు సోమవారం పరిశీలించారు. సబ్కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశాల మేరకు తహసీల్దార్ రమాదేవి, ఆర్ఐ జనార్ధన్,



మండల సర్వేయర్"అశోక్లు స్థలానికి వెళ్లి పరిశీలన చేశారు. మంత్రాలయంలో భూ కబ్జాల పర్వం అనే శీర్షికతో ప్రత్యేక కథనం వార్తా దినపత్రికలో సోమవారం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పంఇంచిన అధికారులు వివరాలు సేకరించారు. సర్వేనంబర్ 36/1లో పట్టా భూమిగా తేల్చారు. అయితే పట్టా భూమినే ఆక్రమణకు ప్రయత్నం చేసిన వ్యక్తులు ప్రభుత్వ భూములకు రక్షన ఉంటుందా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మంత్రాలయంలోని భూములకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## ప్రమాద బీమా చెక్కు అందించిన టీడీపీ ఇన్చార్జి

**మంత్రాలయం, సెప్టెంబరు8, ప్రభాతవార్త;** మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన ముల్లా ఖాజా హుసేన్ అనే రైతు 2024 అక్టోబర్ 24వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. రైతు కల్లుదేవకుంట సొసైటీలో సభ్యుడిగా ఉండడంతో ప్రమాదబీమా నగదు మంజూరయ్యింది. రూ.2 లక్షలు మంజూరు కావడంతో ఆ చెక్కును టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేంద్రరెడ్డి చేతులమీదుగా బాధితా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రాఘమ్మ, ఇన్చార్జి సీఈఓ వెంకటేష్, సిబ్బంది మోహన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో సంతకం రూ 3.15లక్షలు బురడీ?

**: లబోదిబో మంటు పోలీసులను అశ్రయించి బాదిత దంపతులు**

**: పోలీసుల అదుపులో నిందితుడు**

**కోవెలకుంట్ల, సెప్టెంబరు 8,ప్రభాతవార్త**



మద్యం ఎంత ఘోరమైన పనులు చేస్తుందో మద్యం సేవించిన వాడికి తెలియదు,అయితే మత్తు వదలిన పిదప తాను ఏమి చేసింది. తెలుస్తే లబోదిబో మంటు రోదిస్తే ప్రయోజనము శూన్యము ఇక్కడ అదే జరిగింది,మద్యం తాపి బ్యాంకులో సూర్టి సంతకము చేయాలని నిమ్మించిఏకంగా అతని పేరునే రూ 3.15లక్షలు మోసము చేసిన ఘనుడుఉదంతానిబాదితుని బార్య కనుగోని లబోదిబో మంటు పోలీసులను అశ్రయించింది. వివరాలోకి వెల్లితే కోవెలకుంట్ల మండలంలోని గుల్లదుర్తి గ్రామానిక చెందిన మనోహరమఅనే మహిళను నంద్యాల పట్టణంలోఇన తోట వీదికి చెందిన త్యేజకు ఇచ్చిఇ వివాహము చేశారు అయితే వీరి సంసార జీవితములో మామ చేసిన అప్పుకు కుమారిడి రూ 14లక్షలు అపరాద రుసము చెల్లించి మామ పోస్టు మున్సుపాల్టిలో కార్మికుడిగా తన భర్త చేరాడని బాదిత మహిళ మనోహరమ్మ వాపోతున్నారు. అయితే తన భర్త మున్సుపాల్టిలో చేరిన పిదపిబ్యాంకులో లోను తీసుకుని మా దాయాదులకు రుణాలు చెల్లించాని చెప్పారు. అందులో బాగంగా నంద్యాల స్టేట్బ్యాంకులో రూ 6లక్షలు రునము తీసుకున్నామని దానికి గాను నెలకు రూ 11513 కంతు చెల్లిస్తున్నామని చెప్పారు అందులోబాగంగ మూడు సంవత్సరాలు కంతులు చెల్లించామని చెప్పారు.ఈతరుణంలో మా భర్తకు బందువు అయిన పి.రాజేష్, అతని మిత్రుడు అబ్దుల్లా కలిసి నంద్యాలోని రామకృష్ణడిగ్రీ కాలేజి ఎదరుగా ఉన్న బిబి స్టేట్ బ్యాంకులో రూ6లక్షల రుణం తన భర్త పేరుతీసుకోవడానిక ప్లాన్ వేసి మేయిన్ బ్యాంకులో ఉన్న మా అప్పు ను చెల్లించి అక్కడ ఖాతాను క్లోజ్ చేయించి తిరిగి బిబి బ్యాంకులో రూ 6లక్షల లోను తన భర్త త్యేజ పేరును తీసున్నాడని వాపోయారు. తన భర్తకు బ్యాంకు రుణం కోసం నీవు సూర్టి సంతకము పెట్టాలని తీసుకుని వెళ్లి చివరకు మా భర్తపేరునే మొత్తం తీసున్నాడని చెప్పారు. అయితే కంతు 11513 కాక ఇంకా అదనముగా కట్ అవుతుంటే గమనించి అరా తీయగా విషయం బయట పడిందని చెప్పారు. దీనితో అతనిని నిలదీయగా పోలీసుకు చెప్పవద్ద తిరగి ఇస్తానని బుకాయించాడని వాపోయారు.తాము కోవెలకుంట్ల పోలీసులఅను అశ్రయించామని చెప్పారు.అయితే ఇక్కడ అబ్దులాకు తనభర్త రూ 2లక్షలు అప్పుఉన్నాడని బుకాయిస్తున్నాడని అమె వాపోయారు. దీనితో కోవెలకుంట్ల సిఐ హనుమంతునాయక్, యస్ఐ మల్లికార్జునరెడ్డిలు నిందితులను విచారిస్తున్నారు. మొత్తంమీద మద్యం మత్తు దాయాది రూ 3.15లక్షలు బురడీ కొట్టించారు.

## ఎస్పీని కలవనివ్వడం లేదు..

**: క్రిష్ణగిరి ఎస్సై పై పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు**

**: విచారణకు ఆదేశించిన జిల్లా ఎస్పీఅయినా అదే అన్యాయం**

**: మంత్రి లోకేష్ కు బాధితుల ఫిర్యాదు**

**కర్నూలు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :**



ఓ పోలీస్ అధికారి వలన అన్యాయం జరిగిందని బాధితులు జిల్లా ఎస్పీకి పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు ఎస్పీ విచారణకు ఆదేశించారు. ఎస్పి విచారణకు సైతం తప్పుడు సమాచారం ఇచ్చారని బాధితులు వాపోతున్నారు. దీంతో మళ్లీ ఎస్పీని కలిసెందుకు ఎన్నిసార్లు ప్రయత్నించినా పోలీస్ అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు ప్రయత్నించారు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. క్రిష్ణగిరి మండల పరిధిలోని పులిచెర్ల గ్రామంలో దాసరి ప్రమీల అనే మహిళకు సంబంధించి 11 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అయితే ఆమెకు తెలియకుండా ఆ పొలానికి ఇతరులు పట్టాదార్ పాస్ పుస్తకాలు చేయించుకున్నారన్నది వివాదం. ఆ మేరకు ఆమెకు మహేష్, రాజు అనే వ్యక్తుల మధ్య చాలా కాలంగా వివాదం నడుస్తోంది. ఆ క్రమంలో మహేష్, రాజు ప్రమీలపై దాడి చేసి పొలం వారికి వదిలేయాలని బెదిరించినట్లు ప్రమీల క్రిష్ణగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆ విషయంలో అక్కడి సబ్ ఇన్స్పెక్టర్ ఏకపక్షంగా వ్యవహరించి ప్రమీలను బెదిరించాడని.. దుర్భాషలాడాడని.. అంతేగాక ఫిర్యాదుదారుపై స్టేషన్ ఎదుటనే మరో మారు దాడి చేసినప్పటికీ స్పందించలేదని బాధితులు పీజీఆర్ఎస్ లో ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఆ విషయంపై ఎస్పి విచారణకు ఆదేశించారు. ఎస్పీ విచారణపై ఎస్సై స్పందించి అలాంటి వివాదాలు ఏమీ లేవని.. ప్రమీల తప్పుడు ఫిర్యాదు చేస్తుందని పిజిఆర్ఎస్ కు సమాచారం ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఆ విచారణలో కూడా ఎస్సైకి అనుకూలంగా ఎస్పీకి తప్పుడు సమాచారం ఇచ్చారని దాసరి ప్రమీల కుమారుడు మధు వాపోతున్నాడు. దీంతో ఆయన జిల్లా ఎస్పీని కలిసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ అక్కడి అధికారులు అడ్డుకుంటున్నారని చెబుతున్నాడు. ఎస్పీని కలిసి తన బాధ విన్నవించుకునేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం బాధాకరమని ఆయన అంటున్నారు. ఈ విషయంలో సంబంధిత పోలీసు అధికారులతో పాటు ఎస్పీ ఆధ్వర్యంలోని కొందరు అధికారులు సైతం తనని ఇబ్బంది పెడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా తాను ఎస్పీని కలిసేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నాడు. ఇది ఇలా ఉండగా ఈ విషయంపై ఇప్పటికే చాలా పర్యాయాలు పోలీసు అధికారులతో వాదించిన నేపథ్యంలో తనను సైతం కేసులో ఇరికిస్తారని భయంతో ఉన్నాడు. దీంతో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. ఆ విషయంపై మంత్రి కార్యాలయ సిబ్బంది స్పందించారు. ఇదిలా ఉండగా ఈ విషయంపై బాధితుడు ఇతర ప్రభుత్వ విచారణ సంస్థలను ఆశ్రయించి న్యాయం పొందేందుకు సిద్ధంగా ఉన్నాడు.